## ఎల్ఆర్ఎస్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



16లో.. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 8, మార్చి 2025 | 16 పేజీలు





2 లో..

# కమలం వికాసం..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ప్రజా ప్రతినిధులు, నాయకులు , క్యాడర్ మధ్య ఐక్యత లేమి తో ఎమ్మెల్సీ పట్ట బద్రుల, ఉపాధ్యాయుల స్థానాలు కోల్పోయారని పలువురు ఆరోపిస్తున్నారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణం కేవలం ఆ పార్టీ స్వయంకృతాపరాధమేననే వాదం విన్పిస్తోంది. కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ సిట్టింగు స్థానాన్ని నిలబెట్టుకునే అవకాశం ఉన్నా పార్టీ నేతలు, ఎమ్మెల్యేల, క్యాడర్ నిరక్ష్య ధోరణితో చేజార్చుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా ఏమిటో చాటింది.బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డికి యావత్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, క్యాడర్ గట్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలుపు కు కొన్ని ప్రాంతాలలో పని చేయనప్పటికీ ఎక్కువ ప్రాంతాలలో పనిచేసిన క్యాడర్ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి గెలుపుకు కారణమైంది.తెలంగాణలో బిజెపి కష్టపడితే విజయాలు వస్తాయి అనడానికి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల విజయం నిదర్శనమని చెప్పవచ్చు.

హస్తం 'వ్యస్తా'నికి కారణం ఎవరు

'చే'జారిన పట్టభద్రులు

బీజేపీకి జై కొట్టిన ఉపాధ్యాయులు

బీజేపీ క్యాడర్లో ఐక్యతతో ఫలితాలు

కాంగ్రెస్ క్యాడర్లో ఐక్యత లేమితో ఓటములు

బీజేపీ విజయానికి..

హస్తం పరాజయానికి కారణంఎవరు

16లో..



## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పక్కా కార్యాచరణ అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పక్కా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ చైర్మన్ గా 16 మంది సభ్యులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయి స్కిల్ కమిటీ పని చేస్తుందని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20 శాతం జనాభా తయారీ, సర్వీస్ సెక్టార్ లో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమల స్థాపన, స్టార్ట్ అప్ కల్చర్, స్టాండప్ ఇండియా స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటి పై అవగాహన కల్పన కార్యక్రమాలను జిల్లాస్థాయి స్కిల్ కమిటీ ద్వారా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

# సిపి అభిషేక్ మొహంతి బదిలీ

2 లో..





కొత్త కమిషనర్‌గా గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

ఎన్నికల బదిలీల్లో భాగంగా కరీంనగర్ కొత్వాల్ గా బాధ్యతలు చేపట్టిన అభిషేక్ మోహంతి శుక్రవారం బదిలీ అయ్యారు. గత కొద్ది రోజులుగా ఏపీ క్యాడర్ గా ఉన్న ఆయనను ఏపీలో రిపోర్ట్ చేయాలని క్యాట్ ఆదేశించిన నేపథ్యంలో కోర్టు ఆశ్రయించగా కొంతకాలం బదిలీ నిలిచిపోయింది. తర్వాత తప్పనిసరిగా ఏపీకి వెళ్లాల్సిందేనని క్యాట్ నిర్ణయించడంతో మరో మారు అభిషేక్ మహంతి బదిలీ తప్పదని అందరూ భావించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడంతో కోడ్ సమయంలో బదిలీ చేయరాదని నిబంధనలు ఉండడంతో బదిలీ నిలిచిపోయింది. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐపీఎస్ బదిలీల్లో కరీంనగర్ కొత్వాల్ గా ఆదిలాబాద్ ఎస్పీగా పని చేస్తున్న గౌస్ ఆలం కు బాధ్యతలు అప్పగించారు.

# కమలం వికాసం..

మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి కరీంనగర్ , ఆదిలాబాద్ మెదక్ నిజాంబాద్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకోసం క్యాడర్‌ను, ఓటర్లను సమన్వయం చేయడంలో నిరక్ష్యంల్లి వహించారని నరేందర్ రెడ్డి గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేయలేదని పలువురు ఆరోపిస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో పార్టీకి ఇంకా ఓటింగ్ పెరగాల్సి ఉండగా క్యాడర్‌ని ఉరికించడంలో,వ్యూహాత్మకంగా ఓటింగ్ చేయించుకోవడంలో అక్కడి శాసనసభ్యులు పూర్తిగా విఫలం చెందారనే ఆరోపణలు వస్తున్నాయి.వాస్తవానికి మిగతా నియోజకవర్గాల్లో పట్టభద్రులను పోలింగ్ భూతులకు రప్పించడంలో కావాల్సిన రవాణా సౌకర్యాలతోపాటు ఇతర అన్ని ఏర్పాట్లను చేయడంలో విఫలం చెందారనే ఆరోపణలు వస్తున్నాయి.ఇలాంటి పరిస్థితి చాలా నియోజకవర్గాల్లో ఉండటం పార్టీ అభ్యర్థి ఓడిపోవడానికి ఓ కారణం అయింది.అదేవిధంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో హస్తం పార్టీలో ఉన్న గ్రూపు తగాదాలు పార్టీ అభ్యర్థికి కనీసం ఓటువేయండి అని చెప్పే స్థితిలో లేరని పలువురు పేర్కొంటున్నారు..పార్టీలో ఉన్న ఫిరాయింపు ఎమ్మెల్యే లు, క్యాడర్, కొందరు నాయకులు పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం కోసం గడప దాటలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కొందరు ఎమ్మెల్యేలు ,, నాయకులు, ద్వితీయ స్థాయి నాయకులు బీఎస్పీ పార్టీ అభ్యర్థితో లోపాయికారీ ఒప్పందం చేసుకుని ఆయనకు మద్దతు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది.ఇలా చెప్పుకుంటూ పోతే అనేక తప్పిదాలతో అధికార పార్టీ గెలుపు ముంగిట బోర్ల పడ్డదని ఆ పార్టీ నేతలు, పట్ట బద్రులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 8 నెలల ముందు నుండి నరేందర్ రెడ్డి ప్రచారం

పార్టీ అభ్యర్థి టికెట్ నుంచి పోలింగ్ దాక భారీ స్థాయిలో ఖర్చు చేసినా ఎందుకు ఓటమి చెందారని ప్రశ్న ఎవరికి అంత పట్టడం లేదు..వాస్తవానికి కాంగ్రెస్ పార్టీకి నరేందర్ రెడ్డి బలమైన అభ్యర్థే.ఆర్థికంగా అందరిని సంతృప్తి పర్చి విజయఢంకా మోగించగల సత్తా ఉన్నవారే.కానీ ఎక్కడ బెడిసికొట్టిందంటే..ఓటర్లను నమోదు చేయించడం నుంచి వారికి రవాణా సదుపాయాలు కల్పించి పోలింగ్ స్టేషన్లకు రప్పించుకుని తమకు అనుకూలంగా ఓటింగ్ చేయించుకోవడానికి మిగతా అభ్యర్థులకన్నా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి దగ్గర పుష్కలంగా వనరులున్నాయి. ఆ పని చేసిండు.ఇంత వరకు బాగానే ఉంది..కానీ పార్టీ నిలబెట్టిన అభ్యర్థి గెలుపుకోసం ఎమ్మెల్యేలు, నాయకులు,క్యాడర్ స్వచ్ఛందంగా పనిచేయాల్సిన స్థానంలో చివరికి గ్రామ ప్రజాప్రతినిధులు కూడా భారీ స్థాయిలో డబ్బులు ఆశించి తీసుకొని కొందరు పనిచేయునట్లు పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు..పార్టీ అభ్యర్థి పైనుంచి కిందిదాకా భారీ స్థాయిలో డబ్బులు చేరినా అది రకరకాల చేతులు మారి ఆఖరికి అవసరం ఉన్నచోట ఉపయోగపడలేదనే నిర్వేదం పార్టీలో ఉన్న కొందరు నేతల నుంచి వస్తోంది.అసలు తమ పార్టీ అభ్యర్థిని పార్టీ అధికారికంగా నిలబెట్టినప్పుడు ఆ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు,క్యాడర్‌కి ఉండాలి కదా? కానీ అలా జరగకుండా పార్టీ అభ్యర్థి నుంచి భారీ స్థాయిలో డబ్బులు ఆశించడం సిగ్గు చేయటానికి పలువురు విమర్శిస్తున్నారు.చివరికి నియోజకవర్గాల్లో మండలాల్లో ఉన్న ,ఇతర ప్రజాప్రతినిధులు కూడా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయడానికి డబ్బులు ఆశించిన దారుణమైన పరిస్థితి ఈ ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో కన్పించింది. రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీ క్యాడర్,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులు , నాయకులు ఇంత దారుణంగా ఉంటే ఇక పార్టీ అభ్యర్థి ఎలా గెలుస్తాడు?అదే బీజేపీ ప్రజాప్రతినిధులు,క్యాడర్‌కి కాంగ్రెస్ ఉన్న తేడా.బీజేపీ క్యాడర్ పార్టీ అభ్యర్థి కోసం నిజాయితీగా పనిచేస్తే..కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌తోపాటు నేతలు పార్టీ అభ్యర్థి నుంచి డబ్బులు ఆశించడం చూశాం.ఇక్కడే అధికార పార్టీ అభ్యర్థికి గడ్డుపరిస్థితులు ఎదురయ్యాయని పలువురు విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ పట్టభద్రుల అభ్యర్థికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేయడం చూశాం.కాంగ్రెస్ అభ్యర్థి మూడోస్థానానికే పరిమితం అంటూ సోషల్ మీడియాలో తీవ్ర ప్రచారాలు చేశారు.బీఎస్పీ అభ్యర్థిదే గెలుపంటూ అతి ప్రచారాన్ని పార్టీ పెద్దలు కట్టడి చేయలేకపోవడం వింత పరిణామం , వెంటనే ఆయా పోస్టులు వచ్చిన సోషల్ మీడియాకు వెంటనే కౌంటర్ లేకపోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని పలువురు ఆరోపిస్తున్నారు ఇక కరీంనగర్ ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మా అభ్యర్థి ఓడిపోయినా మాకు నష్టం లేదంటూ చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీ అభ్యర్థిపై బలంగా పడ్డాయి. పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేయగా మరోవైపు ఓడిపోతున్నారనే పరోక్ష సంకేతాలివ్వడం హస్తం పార్టీ అభ్యర్థికి పెద్ద మైనస్‌గా మారగా దాన్ని తింపి కొట్టడానికి సోషల్ మీడియాను ఎమ్మెల్యేలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, క్యాడర్ ఉపయోగించుకోలేకపోయారు.ఇక బీఎస్పీ పార్టీ నుంచి బరిలో ఉన్న అభ్యర్థి కాంగ్రెస్ అనుకూలుడు,రేపటి రోజున గెలిచిన తర్వాత కాంగ్రెస్ గూటికే చేరుతాడనే ప్రచారం కొందరు కాంగ్రెస్ నేతలు చేయడంతో కొన్ని పార్టీ ఓట్లు అటు వైపు మళ్ళడంతోపాటు తర్వాతి స్థానాల్లో ఉన్న కొందరు అభ్యర్థులు అంతా కరీంనగర్ వాసులే కావడంతో ఓట్లు చీలి బీజేపీ అభ్యర్థికి మేలు చేశాయనే చెప్పవచ్చు.ఇక బరిలో లేని బీఆర్ఎస్ సానుభూతి ఓటర్లు కొంత బీజేపీ వైపు,మరికొంత బీఎస్పీ అభ్యర్థి వైపు వెళ్లినట్లు పలువురు పేర్కొంటున్నారు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ను దెబ్బతినడానికి కాంగ్రెస్ స్వయం కృతాపరాధమే.ఇక పట్టభద్రుల్లో పట్టు పెంచుకున్న బీజేపీ రానున్న రోజుల్లో రాష్ట్రంలో మరింత బలపడటానికి ఈ గెలుపులు ఉపయుక్తంగా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.మొత్తం మీద ఈ ఎన్నిక కాంగ్రెస్‌కి గుణపాఠం వలే ఉన్నదని ఇప్పటికైనా మార్పులు తెచ్చుకోవాలని పలువురు పేర్కొంటున్నారు. పట్టభద్రుల ఉపాధ్యాయుల ,రెండు ఎమ్మెల్సీ స్థానాలు బిజెపి కైవసం చేసుకోవడంతో రాష్ట్రంలో బిజెపి బలం పెంచుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 42 నియోజకవర్గాలు ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ జిల్లాలు ఉండడంతో రాష్ట్రంలో సుమారు సగం 15 జిల్లాలు ఇద్దరు ఎమ్మెల్సీలు బిజెపి వాళ్లు ఉండడంతో పార్టీ బలోపేతానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన క్యాడర్‌ని,ఎమ్మెల్యేలని, నాయకులని ఏదైనా ఎన్నిక ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు డబ్బులకు ఆశించకుండా, గ్రూపు రాజకీయాలు దూరం పెట్టి నిజాయితీగా,నిబద్ధతగా పనిచేసేలా శిక్షణ ఇవ్వాలి. వారి వారి ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గితే వారే బాధ్యులని అధిష్టానం హెచ్చరించాలి ఆ దిశగా పార్టీ క్యాడర్‌ని తయారు చేసుకోవాలి ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అలాచేసుకుంటే నే విజయాలు సమకూరే అవకాశాలు ఎంతగానో ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు.

# సిపి అభిషేక్ మొహంతి బదిలీ

మొదటి పేజీ తరువాయి..

ప్రస్తుతం కరీంనగర్ సిపిగా ఉన్న అభిషేక్ మోహంతిని తెలంగాణ రాష్ట్ర కేడర్ నుండి రిలీవ్ చేశారు. ఈ నేపథ్యంలో అభిషేక్ మోహంతి బదిలీ తప్పనిసరిగా మారింది. ఇదిలా ఉంటే ఎన్నికల బదిలీల్లో భాగంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కరీంనగర్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అభిషేక్ మహంతి ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించడంతోపాటు కమిషనరేట్ లో అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపును తీసుకొచ్చారు. నిజాయితీకి మారుపేరుగా నిలిచి ఏళ్ల తరబడిగా వ్యవస్థలో పాతుకుపోయిన సివిల్ సెటిల్మెంట్ల దందాను నిలువరించడంలో పై చేయి సాధించారు. పార్టీలకతీతంగా భూఆక్రమణదారులను 80 మందికి పైగా జైలుకు పంపిన చరిత్ర అభిషేక్ మహంతి సొంతం చేసుకున్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి భూఆక్రమణదారులను కటకటాల్లోకి నెట్టడంతోపాటు బాధితులకు న్యాయం జరగడానికి అన్ని చర్యలు తీసుకోవడంలో సఫలమయ్యారు. చిట్ఫండ్ మోసాలను ఉపేక్షి ంచగా బాధితులకు న్యాయం జరిగేందుకు చిట్ఫండ్ యజమానుల సంస్థల ఆస్తులను ప్రభుత్వ పరం చేసి న్యాయం చేసేందుకు కృషి చేశారు. ఎలాంటి వత్తిళ్లకు తలగకుండా సిబ్బంది సంక్షేమం అధికారుల బదిలీ బాధితులకు న్యాయం చేసేందుకు నిరంతరం ఫిర్యాదుల స్వీకరణ వంటి కార్యక్రమాలతో పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచారు. పోలీస్ స్పోర్ట్స్ మీటిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడా పోటీలను కరీంనగర్లో నిర్వహించి విజయవంతమయ్యారు. పోలీస్ కుటుంబాల కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ క్యాంటీన్ ఏర్పాటుచేసి సిబ్బందికి చేరువయ్యారు.

### నిజాయితీ కాలం 14 నెలలే:

2012 బ్యాచ్కు చెందిన ఐపిఎస్ అధికారి అభిషేక్ మహంతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి విధి నిర్వహణలో సుదీర్ఘకాలం పనిచేయలేకపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐపీఎస్ గా బాధ్యతలు చేపట్టిన అభిషేక్ మోహంతి తిరుపతి, కడప, హైదరాబాద్ లో పనిచేశారు. నిజాయితీకి నిలకడ ఉండదన్న నానుడి మోహంతి విషయంలో నిజమయింది.13 ఏళ్ల సర్వీస్ లో పట్టుమని రెండేళ్లు కూడా ఎక్కడ పనిచేయలేదు. నన్ను నా నిజాయితీ ని బరించినంతకాలం పని చేస్తానని నిర్మొహమాటంగా చెప్పిన మోహంతి అంతే నిజాయితీగా పనిచేశారు. ఎలాంటి వొత్తిల్లకు తలొగ్గకుండ పని చేసి నేరస్థులు, భూ ఆక్రమణ దారులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. సిబ్బంది సంక్షేమం,అధికారుల పనితీరుకు గుర్తింపు ఇచ్చి విధులు కేటాయించి బదిలీలు,పోస్టింగ్ లా విషయం లో రాజకీయ జోక్యం లేకుండా చేసిన ఘనత మహంతి దే..

### కొత్త కమిషనర్:

కరీంనగర్ కమిషనర్ గా రానున్న గౌస్ ఆలం,బిహార్లోని గయాలో జన్మించారు. ఐఐటీ ముంబైలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 2017 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన గౌస్ ఆలం శిక్షణలో పరేడ్ కమాండర్ గా వ్యవహరించి బెస్ట్ ఆల్రౌండర్ అవార్డు సాధించారు. మొట్టమొదటగా ఏటూరునాగారం ఏఎస్పీ గా విధులు నిర్వహించారు. అనంతరం ఖమ్మం ఓఎస్డీగా పనిచేశారు. 2022లో ములుగు ఎస్పీగా పనిచేశారు. 2024 జనవరిలో ఆదిలాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన కరీంనగర్ కమిషనరేట్ కొత్వాల్ గా బదిలీపై రానున్నారు.

## ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా టీఆర్ టిఎఫ్ అధ్యక్షుడు బోయన్న గారి నారాయణ మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజించబడి, గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. శాస్త్రోక్తి లింగ వివక్షత కొనసాగుతున్న తరుణంలో స్త్రీలకు ప్రత్యేకమైన వేదిక అవసరమని గమనించిన ప్రభుత్వాలు 1910 నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీలత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పల్లె స్నేహ ఉపాధ్యాయురాలు జడల విజయ శ్రీ ,అజ్మీర కవిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, స్వప్న, రేణుక, గన్నే చంద్రకళ, సిఆర్పి లక్కిరెడ్డి పద్మల తోపాటు ఉపాధ్యాయులు మారేపల్లి రాజు, గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ లు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని పారిశుద్ధ్య సిబ్బంది వినతి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** వేతనాలు చెల్లించాలని కోరుతూ గంభీరావుపేట మండల పారిశుద్ధ్య సిబ్బంది శుక్రవారం ఎంపీడీవో రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడంతో పనులు ఎలా నిర్వర్తించేదని వినతిపత్రం ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం వేతనాలు చెల్లించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని కార్యదర్శులకు మెమోలు జారీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులకు జిల్లా ఇన్చార్జి పంచాయతీ అధికారి శేషాద్రి మెమోలు జారీ చేశారు. గంభీరావుపేట మండల పరిధిలోని నర్మాల, లక్ష్మీపూర్, ముస్తఫా నగర్ పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేశారు. పంచాయతీ కార్యాలయానికి 9 గంటల తర్వాత రావడం, హాజరు నమోదు చేయడంలో అలసత్వం, డిఎస్ఆర్ ఆలస్యంగా చేయడంతో కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారి మెమోలు జారీ చేశారు. మూడు రోజుల లోపు వివరణ ఇవ్వాలని మెమోలో పేర్కొన్నారు. ఇట్టి విషయమై ఎంపీఓ రాజేశ్వర్ గౌడ్ వివరణ కోరగా మెమోలు జారీ చేసిన విషయం వాస్తవమేనని అన్నారు.

## గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలి గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు

**ముస్తాబాద్ మార్చ్ 07 ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని అన్ని గ్రామాల సఫాయి కార్మికులు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా వేతనాలు కార్మికుల అకౌంట్లో వేస్తామన్న హామీని అమలు చేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని శుక్రవారం రోజున మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ముందుగా అన్ని గ్రామాల కార్మికులు పెద్ద ఎత్తున రాజీవ్ గాంధీ విగ్రహం ముందు రోడ్ పైన ధర్నా కార్యక్రమం నిర్వహించి అక్కడి నుండి ర్యాలీగా మండల కార్యాలయం కు వెళ్లి ఎంపీడీవో కి వినతిపత్రం ఇచ్చి మాకు జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చిగారి రమేష్, రాజయ్య, కేసుగాని రాజు, రవీందర్, కర్ణాకర్, లక్ష్మి, అమృత, అండాలు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రిని కలిసిన గ్రామాల ప్రజలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని వల్లంపట్ల, వంతడుపుల ,గాలి పెల్లి గ్రామాల ప్రజలు శుక్రవారం కలిసారు.ముందుగా కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి సత్కరించారు. గాలిపెల్లి నుండి వయా వంతడుపుల మీదుగా వల్లంపట్ల వరకు దాదాపు 10 కిలో మీటర్ల దూరం ఉన్న మట్టి రోడ్డును బిటి రోడ్డుగా నిర్మించడానికి త్వరలో మంజూరికి కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు.వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు గ్రామస్తులు తెలిపారు .ఈ కార్యక్రమంలో కట్ట నర్సింహారెడ్డి,కర్ల లక్ష్మణ్,జనగామ రాజు,మందాల నరేందర్, సామ బాల్ రెడ్డి, కాట్నపల్లి రవీందర్ రెడ్డి,చిమ్మనగొట్టు శ్రీనివాస్, సామ సంతోష్ కుమార్ రెడ్డి ,మిట్టపల్లి మధు రెడ్డి ,దుర్మట్ల కనకయ్య, గొడుగు తిరుపతి ఉన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే సామాజిక పింఛన్లను కొన్ని బ్యాంకులు వివిధ రుణాల కింద జమ్మ చేసుకుంటున్నట్లు సమాచారం అందుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు సొమ్మును రుణాల కింద జమ చేసుకోవడానికి వీలు లేదని, వెంటనే సంబంధిత లబ్ధిదారులకు ఆ సొమ్మును చేర వేయాలని, లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేసే బ్యాంకుల పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గత సమావేశంలో జిల్లాలో 3 కొత్త బ్యాంకులో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించామని, ప్రస్తుతం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో యూ.బి.ఐ బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయని, రుద్రాంగి మండలం, కొన రావు పేట్ మండలంలో కూడా బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంకుల ద్వారా ప్రజలకు అందే రుణాలు పెరగాలన్నారు. జిల్లాలో డిసెంబర్ 31 నాటికి క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 128.81 ఉందని, జిల్లాలో ప్రతి బ్యాంకు సిడి నిష్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1,519 కోట్లు పంపిణీ చేయడం లక్ష్యం కాగా డిసెంబర్ చివరి నాటికి 808 కోట్ల పంపిణీ చేశామన్నారు. పెండింగ్ లక్ష్యాన్ని చివరి క్వార్టర్ లో యాసంగి పంటకు పూర్తి చేసేందుకు కృషి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు బ్యాంకుల నుంచి మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు. వ్యవసాయ టర్మ్ రుణాల కింద 421 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 405 కోట్ల 92 లక్షల రుణాలను డిసెంబర్ నాటిక పూర్తి చేయడాన్ని కలెక్టర్ అభినందించారు. రైతుల రుణాలకు రైతు భరోసా నిధులను కొన్ని బ్యాంకులు ఆపుతున్నాయని, ఈ ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని ప్రభుత్వం అందించే సహాయాన్ని రైతులకు తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 559 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 280 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచీ నుంచి కనీసం 5 వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని, అర్హులైన యువతకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 5 నాటికి 3 వేల 997 స్వశక్తి సంఘాలకు 498 కోట్ల 64 లక్షలు, మెప్మా కింద 444 సంఘాలకు 54 కోట్ల 7 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. స్వశక్తి సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 93 శాతం పూర్తి చేసామని, పెండింగ్ లక్ష్యాన్ని మార్చి నెలాఖరు నాటికి చేరుకోవాలని అన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద డిసెంబర్ చివరి నాటికి 11 యూనిట్లకు కోటి 36 లక్షల, ముద్రా రుణాల కింద 6 వేల 280 మంది లబ్ధిదారులకు 75 కోట్ల 35 లక్షల రుణాలు అందించామని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో ఫిబ్రవరి 19 నాటికి 7 కోట్ల 98 లక్షల విలువగల 161 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ టి.ఎన్. మల్లిఖార్జున్ రావు , యూ.బి.ఐ రీజనల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఆర్.బి.ఐ ఎల్.డి.ఓ వి. సాయి తేజ్ రెడ్డి, వివిధ శాఖల బ్యాంక్ కంట్రోలర్స్ ,మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# టి ఆర్ నగర్ లో పేలిన గ్యాస్ సిలిండర్

**-తప్పిన పెను ప్రమాదం**

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



మండలం తారక రామారావునగర్ లో మదర్సా ఉర్దూ మీడియం స్కూలు పక్కన ఒక ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ నుండి మంటలు రావడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా స్పందించిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి 20 నిమిషాల పాటు కష్టపడి మంటలను పూర్తిగా అదుపు చేయగా భారీ ప్రమాదం తప్పింది పక్కనే ఉర్దూ మీడియం స్కూల్లో 200 మంది పిల్లల వరకు ఉండగా ఎవరికి ఎలాంటి ప్రాణాపాయము జరగలేదు ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు 20 వేల వరకు నష్టం జరిగింది అంచనా మంటలు అదుపు చేయడంలో అగ్నిమాపక సిబ్బంది ఎస్ ఎఫ్ ఏ కృష్ణకాంత్ ఎల్ ఎఫ్ జి మధు ఆపరేటర్లు వెంకటేశ్వర్లు సుధాకర్ ఫైర్ మాన్లు ఎం వేణు ఎం రాజేందర్ జే వేణుగోపాల్ పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని కాముని పెంట సమీపంలో మైలారపు అంజయ్య ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. వివరాల ప్రకారం గత వారం రోజుల క్రితం అంజయ్య తన కుటుంబ సభ్యులతో శుభకార్యానికి బంధువుల ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడ్డ దొంగలు బీరువా తాళాలు పగలగొట్టి మూడున్నర తులాల బంగారం, రూ. 50వేల నగదును దొంగిలించినట్టు తెలిపారు . ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. బాయతుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

# ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఆర్ఎఫ్సిఎల్ టియుసిఐ రాష్ట్ర నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఆర్ఎఫ్సిఎల్ టియుసిఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్, ఆర్ఎఫ్సిఎల్ బ్రాంచ్ అధ్యక్షులు ఇనుగాల రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్సిఎల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ మూలంగా అధికారులు పెట్టిన టార్గెట్కు మించి యూరియా ఉత్పత్తి కొనసాగుతున్నదని, కానీ కాంట్రాక్ట్ కార్మికుల శ్రవణ మాత్రం యాజమాన్యం గుర్తించడం లేదని అన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని, కార్మిక సంఘాలకు కాంట్రాక్టు కార్మిక సమస్యలపై చర్చించే అవకాశం స్వేచ్ఛను కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# నీటిని విడుదల చేయాలని రైతుల ధర్నా రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సాగునీటికై రైతులు రోడ్డెక్కారు. నీటిని విడుదల చేయాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్ద కాలువ ప్రధాన రహదారిలో శుక్రవారం రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించారు. నీరు లేక పెద్ద కాలువ కింది పంట పొలాలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం నీటిని విడుదల చేసి పంట పొలాలను రక్షించాలని డిమాండ్ చేశారు. మానేరులో నీరు ఉన్నా అధికారులు నీటిని విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. నీటిని విడుదల చేసే వరకు ఇక్కడి నుండి లేచేది లేదని రైతులు భీష్మించి రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి రైతులను శాంతింప చేశారు. రైతుల ధర్నాలో మండలానికి చెందిన పలువురు బిజెపి నాయకులు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.



# సమస్యల పరిష్కారానికై స్ట్రక్చర్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిఅండ్ఎండి స్థాయిలో గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులతో శుక్రవారం 38వ స్ట్రక్చర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించి అంగీకారానికి వచ్చారు. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ఇవ్వడం వలన కంపెనీకి సంవత్సరానికి 91 కోట్లు ఖర్చు అవుతాయన్నారు. అయినప్పటికీ దీనిపై యాజమాన్యం ఇన్ ప్రిన్సిపుల్ అంగీకరించారు. దీనిపై కమిటీ వేశారు. సొంత ఇంటి పథకం అమలు పరిచేందుకు అంగీకరించారని, దీనిపై విధివిధానాలు రూపొందించడానికి కమిటీలో నిర్ణయించుతామన్నారు. హైదరాబాద్లో కార్పొరేట్ హాస్పిటల్ పెట్టడానికి అంగీకరించారు. సెక్యూరిటీ, హాస్పిటల్స్ సిబ్బంది ఎలక్ట్రీషన్, ఫిట్టర్స్ అన్ని రకాల మజ్దూర్ల డిసిగ్నేషన్స్ ను మార్చుటకు అంగీకరించారు. అదేవిధంగా పలు సమస్యలపై చర్చించి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే సారయ్య, కే.వీరభద్రయ్య, వైవి రావు, ముష్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, అక్బర్ ఆలీ, వై.రామ్ గోపాల్ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభిరారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 12వ తేదీన సిఇఆర్ క్లబ్లో నిర్వహించు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పంకమానికి జిఎం ముఖ్య అతిథిగా హాజరైల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సుపర్వైజర్ నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

# గంజాయి పట్టుకున్న బుగ్గారం పోలీసులు

**- అదుపులో నిందితులు**

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు గ్రామ శివారులో గల పల్లె ప్రకృతి వనం వద్ద శుక్రవారం గంజాయి పట్టుకున్నట్లు బుగ్గారం ఎస్సై లీ. శ్రీధర్ రెడ్డి తెలిపారు. తన సిబ్బందితో జరిపిన తనిఖీలో ఒక మోటార్ సైకిల్ మీద 50గ్రాముల గంజాయి తీసుకొని వస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు అందించాలని ఆయన కోరారు. గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా, వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.

**PUBLIC NOTICE**

It is to inform you to the General Public of large that My Client **Smt Nune Vineela** W/o. Bhoopathi, R/o. H.No.14-84. Luxettipet Village & Mandal, Mancherial District stated that her husband Sri Nune Bhoopathi is the owner and possessor of the Open Plot admeasuring 1210 Sq.Yds in Sy.No.161/A/1/2, Luxettipet Village & Mandal, Mancherial District. On 01-03-2025 my client has travelled from Hyderabad to Luxettipet along with the Original Documents of the above said property i.e., 1. Registered Sale Deed No. 510/2016, 2. Registered Mortgage Deed No.511/2016, 3. Registered Mortgage Release Deed No. 2391/2018. 4. Registered Mortgage Deed No. 2622/2018 were lost and thereafter my client also given complaint to Luxettipet Police Station and accordingly the police were also issued Non Traceable Certificate to that effect. But my client by oversight did not given any publication in respect of the lost of above said Original Documents. My client appeal to the public that if anybody found the above said Original Documents handed over the same to my client's address or at my office. If anybody is claiming the obove said properly approach my client or at my office with all the concerned documents within **7 days** from the date of this publication.

**Sd/- CHANDRA SEKHAR SUNKU**
**ADVOCATE**
H.NO.83-191/136 (188/C),
VENGAL RAO NAGAR COLONY,
HYDERABAD - 500 038
**PH No. 9247408839**

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలోనీ శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జగిత్యాల డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 2న నిర్వహించిన యునైటెడ్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో శ్రీ నారాయణ స్కూల్ స్టూడెంట్స్ పది మంది పాల్గొని వరుసగా మూడు గోల్డ్ రెండు సిల్వర్ , మూడు బ్రాంజ్ మెడల్స్ మొత్తం ఎనిమిది మెడల్స్ సాధించారు. పాఠశాలకు చెందిన జి దీపిక గోల్డ్ , సనిల నిబ్రాస్ గోల్డ్ , వి గ్రీతిక్ గోల్డ్, ఏ అక్షయ సిల్వర్, వశీకర్ సిల్వర్ ,ఎన్ అక్షిత , శ్రీతన్ సాయి, జతిన్ రాయ్ లు బ్రాంజ్ మెడల్స్ సాధించడం జరిగింది.. మొట్ట మొదటిసారిగా శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తైక్వాండో పోటీల్లో పాల్గొని పథకాలు సాధించడం జరిగిందనీ మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు ,నేషనల్ రెఫరీ, నేషనల్ కోచ్ నావనంది రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణ స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి జ్యోతిర్మయి మేడం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తమ సమయాన్ని అనుకూలంగా వినియోగించుకొని తైక్వాండో నేర్చుకుని ప్రతి సంవత్సరం జరిగే పోటీలలో పాల్గొని ఇలాగే తమ స్కూలుకి ఇంకా మరిన్ని పథకాలు సాధించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉంది



కోరుట్ల, ప్రభాతవార్త షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.180 కోట్ల బ్యాంకు బకాయిలు కూడా చెల్లించడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ అరవింద్ తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపించాలన్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు బిజెపి షుగర్ ఫ్యాక్టరీ కోసం ధర్నాలు చేయడమేంటని ప్రశ్నించారు. కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ నేతలు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి కమిటీ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబో తున్నామన్నారు. ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ నాయకులు షుగర్ ఫ్యాక్టరీ పై నిజమైన ప్రేమ ఉంటే పార్లమెంటు సభ్యులు ధర్మపురి ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపించి ప్రజలకు మేలు జరిపించాలని కోరారు. అంతేకానీ లేనిపోని అపోహాలను ప్రజల్లో రైతుల్లో సృష్టించి సమస్యను పక్కదోవ పట్టించకూడదని హితవు పలికారు.

## ఎగ్జామ్స్ సెంటర్లను తనిఖీ చేసిన డిఎస్పి రాములు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను మెట్పల్లి డిఎస్పి రాములు తనిఖీ చేపట్టారు. సెంటర్ పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భగిని నివేధిత ఆవాసం విద్యార్థులకు ఎడ్మాల లీనారెడ్డి పరుపుల వితరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని భగిని నివేదిత ఆవాస విద్యార్థులకు ప్రముఖ దంత వైద్య నిపుణురాలు ఎడమల లీనారెడ్డి , తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 12 వేల రూపాయల విలువగల పరుపులను శుక్రవారం ఆవాసంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆవాస విద్యార్థులకు ప్రస్తుతానికి తాము సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని భగినీ నివేదిత ఆవాసానికి వితరణ చేసామని రాబోయే రోజుల్లో విద్యార్థినిలకు మౌలిక అవసరాల కోసం మరింత సహాయం చేయనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమానంతరం కేక్ కత్తిరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి. రేణుక రావు ,వి .గిరిజ అన్నపూర్ణ ,జి .నిర్మల గొల్లపల్లి. మాధవి లత పాల్గొన్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు మాల్యాద్రి నవీన్ రెడ్డి,డా. లీనారెడ్డి లకు భగిని నివేధిత ఆవాసం నిర్వాహకులు దన్యావాదాలు తెలిపారు. ఆవాసం కేర్ టేకర్ రజిత విద్యార్థినీలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాలలో వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవలోవులను ఆశీర్వదించిన మాజీ మంత్రి రాజేష్ గౌడ్ జిల్లాలోని మేడిపల్లి మండలం పోరుమళ్ళ గ్రామంలో సల్లూరి నారాయణ గౌడ్ కుమార్తె వైష్ణవి , పురన్న మాజీ సర్పంచి గుంటి గంగారం కూతురు వివాహ వేడుకలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో మాజీ మంత్రివర్యులు , తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి రాజేశం గౌడ్ తో పాటు చల్మెడ ఆనందరావు వైద్య కళాశాల చైర్మన్ చల్మెడ లక్ష్మీ నరసింహ రావు మాజీ జ్. పి. టీ. సి రామ్మోహన్ జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ దుర్గా కళామందిర్ థియేటర్ నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ ఏ.టీ.ఎం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ బి.ఆర్.ఎస్ నాయకులు గంగిపెల్లి శేఖర్ పెండెం గంగాధర్ , బంధు మిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సమయపాలన పాటించని కార్యదర్శులకు మెమోలు జారీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మ్తండలంలో సమయ పాలన పాటించని పలువురు పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేసినట్లు జిల్లా ఇన్చార్జి పంచాయతీ అధికారి శేషాద్రి తెలిపారు. మండలములోని వెల్జి పూర్, పొత్తూర్,ఓబులాపురం, వల్లంపట్ల, కిష్టారావుపల్లె, తెనుగువానిపల్లె,పెద్దలింగాపూర్, వెంకట్రావుపల్లె గ్రామ కార్యదర్శులకు మెమోలు జారీ అయ్యాయి. గ్రామపంచాయతీకి 9 గంటల తరువాత రావడం, హాజరు నమోదు చేయడంలో అలసత్వం, డీఎస్ఆర్ ఆలస్యంగా చేయడం మూలంగా మెమోలు జారీ చేశారు. మూడురోజుల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.




## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని జాతీయ రహదారిపై గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ హుండీలను శుక్రవారం లెక్కించారు. ఈ లెక్కింపులో ఆలయానికి రూ. 1 లక్ష 72వేల 90లు ఆలయానికి ఆదాయంగా సమకూరినట్లు ఆలయ ఈవో విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమోళి ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, అర్చకులు శ్రీకాంత్, భక్తులు గుంటుగా జ్ఞానేశ్వర్, రాజయ్య హరీష్, గంగాధర్, శ్రీ లలితా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి ఆదాయం రూ.55వేలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమొగిలి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ.55 వేల 30 ఆదాయంగా సమకూరింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి శుక్రవారం రోజున బంజేరుపల్లి తండా బి లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగామాట్లాడుతూ, చాలా సంతోషంగా ఉందని, ఈ సంధర్బంగా లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నమని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న భంజేరుపల్లి తండ గ్రామంలో ఈ రోజు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించడం జరిగిందనీ,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను కట్టించే ఇచ్చే బాధ్యత నేనే తీసుకుంటానని,ఇండ్ల నిర్మాణం విషయంలో కూడా ఇక్కడ అవినీతికి తావు లేకుండా విడతల వారీగా డబ్బులను నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,ఇళ్ల నిర్మాణానికి బోర్ వెల్ అవసరం ఉందని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే నా తిదిదీశి నిధుల నుండి ఒక బోర్వెల్లు మంజూరు చేసి 2 రోజుల్లో బోర్ వేయించడం జరుగుతుందని,2 లక్షల రూపాయల రుణమాఫీ కానీ వారికి కూడా రుణమాఫీ చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మండుటెండల్లో కూడా చెరువులు మత్తడి దూకిన ఘనత కేసీఆర్‌ది

**దావ వసంత సురేష్**

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:
జగిత్యాల మండలం రూరల్ వంజేరపల్లె గ్రామంలో నీ పూర్తిగా ఎండిపోయిన ఉప్పు కుంట చెరువు ను శుక్రవారం రోజున నాయకులు రైతులతో కలిసి సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నిరంధించిన ఘనత కేసీఆర్ చెందిందని అన్నారు చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల దాదాపు 200 ఎకరాల పొలాలు పొట్ట దశల్లోనే ఎండిపోతున్నాయని వెంటనే పొలాలకు నిరంధించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పంట పొలాలకు నిరందించాలని రైతన్నల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పశువులు తాగడానికి కూడా కనీసం నీళ్ల లేవని గొర్ల కాపర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు నాయకులు



కమలాకర్ రావు రావి రాజు తిరుపతి మహేష్ గంగారెడ్డి శంకర్ సురేష్ హరీష్ యాదవ్ సంఘ అధ్యక్షుడు ధర్మయ్య రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తపస్ ఉపాధ్యాయ యూనియన్ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవం వేడుక

బీర్పూర్ పభాతవార్త:
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున కుల్వై ఉన్నత పాఠశాలలో తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకున్నట్టు తపస్ యూనియన్ నాయకులు తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా



ఉపాధ్యాయులు కేశవేణి మోనిక, తాటి రమాదేవిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల సత్యరాజ్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు గంప కిరణ్ కుమార్, టపాస్ బీర్పూర్ మండల అధ్యక్షులు బోయిన చంద్రశేఖర్, తపాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జై గణేష్ యూత్ ఆధ్వర్యంలో పదవ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

బీర్పూర్ – ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తుంగూరు గ్రామానికి చెందిన జై గణేష్ యూత్ యువకులు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు కనబరచాలని శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ అధ్యక్షులు లక్కాకుల వెంకటేష్ దేశ విదేశాల్లో ఉన్నప్పటికీ తమ గ్రామాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ జై గణేష్ యూత్ తో తమ మిత్రులతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేసిన సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మరియు గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు అభినందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మన వంతుగా సహాయం అందించాలని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలబడాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అండగా నిలబడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు మొదటి మెట్టనే విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా ఉత్సాహంతో పరీక్షలు రాసి 100 ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు సాధించాలని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో కూడా యూత్ తరఫున అండగా నిలబడతామని పేద విద్యార్థులకు కావాల్సిన ఆర్థిక సహాయాలు అందించడానికి ఎల్లప్పుడు యూత్ తరఫున ముందు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జై గణేష్ యూత్ సభ్యులు పొన్నమల్ల నాగరాజు ,కంది భీమన్న,కంది విజయ్,గడి పెల్లి అజయ్, వెంకటేష్ కోమళ్ళ వంశి ,శీలం హర్షిత్ జై గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రోజున మేమున్నాం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్ పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని సూచించారు. మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లి దండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సురుగు సుదర్శన్, డాక్టర్ జగదీప్ ఎంబిబిఎస్, వూట్కూరు శ్రీనివాస్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ లావణ్య ఉపాధ్యాయులు సుగుణ, రమాదేవి, సప్తరాగిని, పద్మ, రజిని, స్రవంతి, దివ్య పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా జెడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డిని కలసిన పంచాయతీరాజ్ ఉద్యోగులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పంచాయితీ రాజ్ ఉద్యోగులు శుక్రవారం జగిత్యాల జెడ్పీ సీఈఒ గౌతం రెడ్డి నీ కలిసిఉద్యోగుల సమస్యల పై వినతి పటే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు ల సీనియార్టీ జాబితాలో కొత్తగా వచ్చిన వీఆర్వో, వీఆర్ఏ లను చేర్చుట వలన గతంలో సీనియర్ గా వున్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, సీనియారిటీ ఉద్యోగుల జాబితా సవరణ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.

జగిత్యాల వార్త

# మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

**తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ సూచించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ధన్వంతరి ఆలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# పట్ట భద్రుల ఎమ్మెల్సీ విజయంతో బీర్పూర్ మండల బిజెపి నాయకుల సంబరాలు

బీర్పూర్ ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో బిజెపి నాయకుల సంబరాలు అంబరాన్ని అంటాయి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి అఖండ విజయం సాధించిన సందర్భంగా తుంగూరు గ్రామం బస్టాండ్ లో బిజెపి బీర్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఆడెపు నరసయ్య, ఇన్చార్జి పాత రమేష్, పట్టభద్రుల ఇన్చార్జి ఘర్షకుర్తి రమేష్ , శ్రీపతి రమేష్ లు మాట్లాడుతూ మేధావి వర్గం పట్టభద్రులు అందరూ బిజెపి వైపే ఉన్నారని ఈ విజయంతో ముందు స్థానికంగా జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాధిస్తూ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని బీర్పూర్ మండలంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి ప్రభంజనం ఉంటుందని ఇందుకోసం బిజెపి కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీ విజయం కోసం కృషి చేసిన మండల బిజెపి కార్యకర్తలు ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో .... మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్, బండారి రవి, భూమేష్, ఉయ్యాల స్వామి, మామిడిపల్లి లింగన్న, నర్సింగం, రంజిత్, కంది రమేష్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో వార్షిక దశమ బ్రహ్మోత్సవాలు

జగిత్యాల వార్త అర్బన్:
జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో సోమవారం నుండి జరగబోయే వార్షిక దశమ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఘనంగా జరుగుతు న్నాయని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. అందులో భాగంగా ఈరోజు సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. మోతే తటాకంలో జరగబోయే లక్ష్మీనారాయణ స్వాముల జలవిహార ఏర్పాట్లను మున్సిపల్ సిబ్బంది మరియు ఆలయ నిర్వాహకులు తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు డాక్టర్ శశి కుమార్, డాక్టర్ వందన, శ్రీ వన్ష్,శ్రీ నికేత్, గరిపెల్లి పల్లి శమంత,సామాజిక కార్యకర్త రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే దాము సేవలు మరువలేనివి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:





మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణారెడ్డి(దాము) నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు అన్నారు.దాము జయంతి జయంతి సందర్భంగా ఆయన స్వహగృహంలో శుక్రవారం బిజెపి నాయకులు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాము చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి,ఆయన సేవలను కొనియాడారు.అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ..దాము ఎమ్మెల్యే ఉండగా ప్రతి గ్రామంలో మంచినీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం బస్సు సౌకర్యము కల్పించారని,బాధనకుర్తి బ్రిడ్జి దాము కృషితో మంజూరు అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్ ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సభ్యుడు ఇల్లెందుల కృష్ణమాచారి ,గడ్డం రాజిరెడ్డి , అంబల్ల జగన్ ,ఆర్కే గణేష్,శ్రీనివాస్, రాజిరెడ్డి ,సుతారి లింగారెడ్డి, తోకల సత్యనారాయణ, వేముల రవీందర్ ,శ్రీకర్ గౌడ్, గుంటుక రవీందర్ తదితరులుపాల్గొన్నారు.

**ఆత్మకూర్‌లో..**

మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దాము జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాము చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.అనంతరం దాము ఆత్మకూర్ గ్రామ అభివృద్ధి కి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేరేళ్ల లక్ష్మణ్,దాత్రిక లక్ష్మీనారాయణ,మ్యాన ప్రసాద్,కాటిపల్లి సురేష్ రెడ్డి,చుక్క సాగర్,కుంట సాయిరెడ్డి, మొండి మురళి,మొండి భూమేష్,వడ్లకొండ రాజేష్, సజ్జనపు నరేష్,గుండవేని రాజం,సుందరిగిరి కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళసాధికారతపై డాక్యుమెంటరీ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో మహిళలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో పాటు, మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను తయారుచేయుట వల్ల మహిళలకు చేకూరే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన చిత్రీకరణ బృందం పట్టణంలోని మండల జాగృతి సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం సభ్యుల అభిప్రాయాలను, ప్రభుత్వ పథకాలతో కలిగిన ఆర్థిక ప్రయోజనాలను డాక్యూమెంటరి రూపంలో చిత్రీకరించారు.ఈ సందర్భంగా మెట్ పల్లి మండల సమాఖ్యకు బస్సు ను అందిస్తున్నందుకు ముఖ్యమంత్రికి మహిళలందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, ఎలాల రమ, పులి జ్యోతి, కసాడి సోని,ఏపీఎం విమోచన, సీసీ లు సూరయ్య, శ్రీనివాస్, అశోక్, పురుషోత్తం, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వేంపేటలో ముందస్తు మహిళా దినోత్సవం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని వేంపేట గ్రామంలో మార్గదర్శి కాన్వెంట్ స్కూల్ లో చిన్నారి విద్యార్థిని, విద్యార్థులచే శుక్రవారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏలేటి లక్ష్మీ మాట్లాడుతూ.. చిన్న తనము నుండి బాలికలు మంచి అలవాట్లు నేర్చుకోవాలని,మహిళలు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండాలని అన్నారు. ప్రతి స్త్రీ విజయం సాధించి తన కాళ్ళపై తాను నిలబడి జీవన ఉపాధి సంపాదించాలని కోరారు.అలాగే చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయి పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ వినయ రెడ్డి మాట్లాడుతూ.. భేటీ బచావో.. భేటీ పడావో అనే నినాదంతో ఆడపిల్లలను రక్షిద్దాం, ఆడపిల్లలను చదివిద్దాం అనే సంకల్పంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుదురుపాక లావణ్య,మారంపల్లి శ్రీకళ, గజంగి శిరీష, పెంటపర్తి సువర్ణ ,కటకం రచన, రాగిణి, కావ్య ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మంచి నీరు అందించాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో గత నాలుగు రోజుల నుండి మంచి నీళ్లకు లేక ప్రజలు ప్రజలు అల్లాడుతున్నారని, వారికి స్వచ్ఛమైన తాగునీటిని అందిం చాలని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ భగీరథ నీళ్ల పశువులు గాని,, ఏ జీవి కూడా తాగని నీళ్లు ప్రజలకు ఇస్తు న్నారని విమర్శించారు. ఈ భగీరథ నీళ్ల ప్రభుత్వం అధి కారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, ప్రజలతో ఆడుకుంటున్న ప్రభుత్వం అధికారులువెంటనే కోరుట్ల పట్టణంలోని వాగు నుండి తాగునీటిని అందించాలని కోరుతున్నామన్నారు.

## అంబేడ్కర్‌ను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

**-అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ల శ్రీధర్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని నాగునూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరిచిన వారిని పట్టుకుని,కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ల శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరగడం సమాజాన్ని,దేశాన్ని అవమానించడమేనని,ఇలా అంబేద్కర్ ను అవమానించిన వారికి కఠిన చట్టాలు తీసుకువచ్చి, కఠినంగా శిక్షించాలని అన్నారు. పోలీసులు నిందితులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించినందుకు డీఎస్పీ విచారణ

కేస్ నమోదు

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలము. లో ని నాగునూర్ గ్రామం లో అంబేద్కర్ విగ్రహాని కి గుర్తు తెలియని వ్యక్తులు. చెప్పుల దండ వేసి అంబేద్కర్ ను చ అవమానించినందుకు శుక్రవారం విషయం తెల్సుకొని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ గ్రామంలో సంఘటన సంఘటన స్థలానికి చేరుకొని




## ఆపన్నాహస్తం కోసం ఎదురుచూపు

**- వేడుకుంటున్న భార్య, పిల్లలు**

ఇబ్రహీంపట్నం, ప్రభావత వార్త :



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన మెండె చిన్న ముత్తన్న (32) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆసుపత్రిలో చూపించుకోవడానికి కూడా డబ్బులు లేకపోవడంతో వారం రోజులుగా మంచానికే పరిమితం అయి, చివరికి నిస్సహాయక స్థితిలో, గురువారం తుది శ్వాస విడిచాడు. ఇతనికి భార్య లక్ష్మి (28), ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు కూతురు (9), ఇద్దరు కొడుకులు(కవలలు) 4 సంవత్సరాలు. మూడు పదుల వయస్సు లోనే భర్త ఆకస్మిక మృతితో భార్య, పిల్లలు అనాధలుగా మారారు. భార్య లక్ష్మీ కూడా ప్రస్తుతం అనారోగ్యం తో బాధపడుతుంది. ప్రస్తుతం భార్య, పిల్లలు ఆపాన్నాహాస్తాం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు ఎవరైనా ఉంటే మృతుని భార్య ఫోన్ పే నెంబర్ 9652028162 ఈ నెంబర్కు దాతలు ఎవరైనా ఉంటే 100 నుంచి 1,000 వరకు మీకు తోచినంత మీరు పంపే ప్రతి రూపాయి వారికి మాత్రం వెలకట్టలేనిది.

## ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని గోదుర్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు మహిళ



దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను, నాన్ టీచింగ్ మహిళలను మధ్యాహ్న భోజన కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏంబర్ మన్నేరు, ఉపాధ్యాయులు రఘు, ఫిజికల్ డైరెక్టర్ రవి, లింగన్న, శంకర్, రామ్, జయకర్, శివ, కళ్యాణ్, మహిళా ఉపాధ్యాయులు కవిత, సరిత, సునీత, విజయ, యమున తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయంలో వైభవంగా కుంకుమ పూజ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణంలోని విశ్వబ్రాహ్మణుల ఆడబిడ్డ గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఆలయంలో ఆస్థాన పండితులు రామకృష్ణ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ మహిళ కమిటీ సభ్యులచే శుక్రవారం వైభవంగా కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఇకనుండి కుంకుమ పూజ కార్యక్రమం ప్రతి శుక్రవారం జరపబడును అని ఆలయ పూజారి రామకృష్ణ తెలిపారు. తెలియజేశారు.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో వంగల రమ్య, కోటగిరి లావణ్య ,గాలిపెల్లి దివ్యవాణి ,ఉప్పుల రూప, కత్తు రోజు లతా, కడార్ల లావణ్య, తునికి వైష్ణవి ,ముమ్మాడి కళ్యాణి, సజ్జనపు లక్ష్మి, తిప్పవరపు అరుణ, తిప్పవరపు రజిత, విశ్వబ్రాహ్మణ మహిళ సభ్యులు పాల్గొన్నారు.



# పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**-టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త :



ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను మార్చి చివరి లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 42 వేల 942 దరఖాస్తులు రాగా 23 వేల 515 దరఖాస్తులు అందించామన్నారు .1230 దరఖాస్తులు తిరస్కరించామని అన్నారు. ప్రస్తుతం ఎల్ 1 వద్ద 6776 దరఖాస్తులు, ఎల్ 2 వద్ద 385 , ఎల్ 3 వద్ద 76 పెండింగ్ ఉన్నాయని, వీటిని మార్చి చివరి నాటికి పరిష్కరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ స్క్రూటినీ పూర్తి చేసుకుని ఆమోదించిన దరఖాస్తుదారుల ను ఫాలో అప్ చేయాలని అన్నారు. జిల్లాలో 23 వేల 515 దరఖాస్తులు రుసుం చెల్లింపు కోసం ఆమోదిస్తే ఇప్పటి వరకు 184 మాత్రమే ఫీజు చెల్లించారని, మిగిలిన దరఖాస్తుదారులు మార్చి 31 లోపు రుసుం చెల్లించి ప్రభుత్వం అందించే 25 శాతం రాయితీ వినియోగించుకునేలా చూడాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్ , పంచాయతీ కార్యదర్శి ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్ అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తుల స్క్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. భూ క్రమ బద్దీకరణలో భాగంగా ప్రభుత్వ భూములలో, నీటి వనరుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో క్రమబద్ధీకరణకు అనుమతించి నట్లయితే పెద్ద పొరపాటు అవుతుందని, ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ధృవీకరణ చేయాలని, బృందంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పూర్తి స్థాయిలో స్క్రూటినీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. భూ క్రమబద్ధీకరణ లో ఎక్కడైనా అవతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మండలాల వారిగా కలెక్టర్ సమీక్షించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టిన చర్యల గురించి రివ్యూ చేశారు. ఈ సమావేశంలో డిపిఓ శేషాద్రి, ఆన్సర్ ఎంపిడిఓలు ,తహసిల్దార్లు, నీటి పారుదల శాఖ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సభ్య సమాజం తలదించుకునేలా బిఆర్ఎస్ నాయకుల మాటలు

కేకే ను విమర్శించే స్థాయి నీదా..
కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ..
తంగళ్ళపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీదా అని ప్రశ్నించారు. కేకే గురించి కేసీఆర్, కేటీఆర్ ను అడుగు అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కబ్జాల, దోపిడీల పర్వం బయటపడుతుంటే జీర్ణించుకోలేక అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడే భయపడలేదు, గిప్పుడు బయపడుతమా అని అన్నారు. మీరు చేసిన అవినీతి, దోపిడీ అన్ని బయటపడుతుంటే కాపాడమని కేకే చుట్టూ బిఆర్ఎస్ నాయకులు ప్రదక్షిణాలు చేస్తున్నారని అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా విచక్షణా కోల్పోయి కేటీఆర్ మెప్పు కోసం కేకే పై కారు కూతలు కుస్తావా వన్ టు ఫైర్ అయ్యారు. నీ గ్రామంలో పది సంవత్సరాలు సర్పంచ్ గా ఏం వెలగ బెట్టినవొ చెప్పు అని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో చిన్నారి పై అగహిత్యానికి పాల్పడిన మీ నాయకుడి పై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కెకె గెలవకోపోయిన ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. మొట్ట మొదటిగా జెండా పట్టీ సబ్బండ వర్గాలను మమేమం చేసి ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి కేకే అని అన్నారు. ప్రభుత్వ అధికారులు చట్టపరంగా కేసులు పెడితే పార్టీకి అంటగట్టే మూర్ఖులు మీరు అని అన్నారు. నేరేల్ల ఘటనలో ఒక వ్యక్తి చనిపోయిన. దళితులపై తర్డ్ డిగ్రీ ప్రయోగిస్తే ఎందుకు స్పందించలేదు అని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యల కోసం కేటీఆర్ ను కలవడం జరిగింది అని అన్నారు. ఓడిపోయిన ప్రజల మధ్యలో ప్రజల గుండెల్లో ఉన్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని పేర్కొన్నారు. మరోసారి అవాకులు, చేవాకులు పేలుతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ పాత్రికేయ సమావేశంలో ప్రవీణ్ టోనీ ,నేరళ్ల నరసింగం గౌడ్, మునగల రాజు, ఎట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పబ్బతి కృష్ణారెడ్డి రాము, పొన్నాల పరుశురాం, అరెపల్లి బాలు, చుక్క శేఖర్, జూపల్లి రాజేశ్వరరావు, మాందాటి తిరుపతి యాదవ్, జలంధర్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సామల గణేష్, కావటి మల్లేశం యాదవ్, బండి పరుశురాం, అనిఫ్, , సుద్దాల శ్రీనివాస్, గుగ్గిళ్ళ అబినయ్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా టీఆర్ టిఎఫ్ అధ్యక్షుడు బోయన్న గారి నారాయణ మాట్లాడుతూ శాస్త్రోక్తి లింగ వివక్షత కొనసాగుతున్న తరుణంలో స్త్రీలకు ప్రత్యేకమైన వేదిక అవసరమని గమనించిన ప్రభుత్వాలు 1910 నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని లను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీలత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పల్లె స్నేహ ఉపాధ్యాయురాలు జడల విజయ శ్రీ ,అజ్మీర కవిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, స్వప్న, రేణుక, గన్నె చంద్రకళ, సిఆర్పి లక్కిరెడ్డి పద్మల తోపాటు ఉపాధ్యాయులు మారేపల్లి రాజు, గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ లు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగులకు సన్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా డోర్స్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పలువురు మహిళా ఉద్యోగులను శుక్రవారం డోర్స్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఉద్యోగులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డోర్స్ అధ్యక్షుడు జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వివరించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగిణులు సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయినీ సన్మానించారు.




# వన్‌పల్లి గ్రామ బిసి సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త వీర్నపల్లి:



జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పర్శరాములు ఆదేశాల మేరకు వీర్నపల్లి మండల బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు పర్మాల మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు వన్ పల్లి గ్రామ బి సి సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామశాఖ అధ్యక్షులు గా కావేరి సతీష్, ఉప్పునీటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా ఎక్కల వేణి రాములు, ప్రధాన కార్యదర్శి నాయుడు రవి, సెక్రటరీ దుంపటి పల్లి వెంకటస్వామి సలహాదారులు కార్యవర్గ సభ్యులు ఉప్పునిటీ తిరుపతి, స్వామి, మొగిలి, లచ్చయ్య, తుంబంపల్లి సత్తన్న లను ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా పర్మాల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో బి సి లు 60./.ఉన్న విద్యా ఉద్యోగ రాజకీయాల్లో బి సి ల వాటా బిసిలకు దక్కేవరకు ప్రతి గ్రామంలో బీసీలు ఎకతాటి పైకి వచ్చేవరకు హక్కుల సాధనకోసం కృషి చేయాలనీ అన్నారు బిసి రిజర్వేషన్ బిల్లు కోసం గ్రామ గ్రామాన బిసి ఉద్యమం చేపట్టాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో జ్యోగినిపెల్లి మల్లేశం, దేశారాజు సత్తయ్య, మాడుగుల చిన్న లింబద్రి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు వాటర్ బాటిల్లు గ్లాసులు అందజేత

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రైమరి పాఠశాలకు చెందిన విద్యార్థి విద్యార్థినిలకు శుక్రవారం రోజు మండలంలోని జవహర్ లాల్‌నాయక్‌తండా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనునాయక్ తన సొంత డబ్బులతో 50 మంది పిల్లలకు వేసవికాలంలో దాహార్తి తీర్చుకొనుటకు వీలుగా 50 వాటర్ బాటిల్లు, రాగిజావా త్రాగడానికి గ్లాసులు వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకేష్ గౌడ్, సీతారాం నాయక్ తండా గ్రామ మాజీ సర్పంచ్ రవి నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అజ్మీరా నవీన్ నాయక్, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇల్లంతకుంట ,గాలిపెల్లి ఫ్యాక్స్ ఇంచార్జీల నియామకం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:





ఇల్లంతకుంట, గాలిపెల్లి సింగిల్ విండో సొసైటిల పర్సన్ ఇంచార్జీలను ప్రభుత్వం శుక్రవారం నియమించింది. ఇల్లంతకుంట ఫ్యాక్స్ ఇంఛార్జి గా రమాదేవి, గాలిపెల్లి ఫ్యాక్స్ ఇంఛార్జిగా లచ్చయ్యలు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు . జిల్లా కేంద్రములో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పని చేస్తున్న ఇద్దరు అదనపు భాధ్యతలు స్వీకరించారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నాము

## శివ పల్లెలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు సొంతింటి కలను నెరవేర్చుతామన్న హామీని నిలబెట్టుకున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం శివ పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గు పోశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడత పైలట్ గ్రామమైన శివ పల్లెలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి నియోజకవర్గంలో ప్రతి గ్రామములో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తామన్నారు నాలుగేళ్లలో నియోజక వర్గానికి 14 వేల ఇల్లు ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందన్నారు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామనే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు తాసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచ్ అర్సనపల్లి వెంకటేశ్వరరావు నర్సాపూర్ మాజీ ఉపసర్పంచి వెంకటేష్ గౌడ్ అమ్ముల రాజమల్లు అమ్ముల రాజు మహేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

# అంబేద్కర్ ని అవమానిస్తే యావత్ సమాజాన్ని అవమానించినట్లే

## మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత

సారంగాపూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండలం, నాగునూర్ గ్రామంలో కొందరు వ్యక్తులు డా. బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని అవమానించేలా చెప్పుల దండ వేసి అవహేళన చేసిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ చర్య దేశాన్ని, యావత్ సమాజాన్ని అవమానించడమే. అని అన్నారుఇది కేవలం విగ్రహానికే కాదు, అంబేద్కర్ గారి సిద్ధాంతాలకు, రాజ్యాంగానికి, సమానత్వ స్వరూపానికి తీవ్ర దుర్మార్గమైన దాడి అన్నారు. కావున, పోలీసు అధికారులు వెంటనే స్పందించి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలు రాజు ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి సీనియర్ నాయకులు



మాజీ ప్యాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు నాయకులు గంగారెడ్డి మదన్ శంకర్ బద్రి గంగాధర్ మధు లక్ష్మన్ పరమేష్ రాజా నర్సు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# 10 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష:

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధం, పచ్చదనం పెంపొందించేందుకు మార్చి 10 నుంచి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ డాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని అన్నారు. గ్రామంలోని కాలేజ్ స్థలాల్లో ప్లాస్టిక్ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని అన్నారు. గ్రామాలలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, కాలేజ్ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు అయ్యే ఖర్చు సదరు స్థలం యజమాని నుంచి వసూలు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక నర్సరీ క్రీడా ప్రాంగణాలను శుభ్రంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను ,ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మార్చి 15 లోపు 100శాతం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నీటి ట్యాంకులను రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ను అందరూ ఎంపీఓలు, ఎంపీడీవోలు, డి ఎల్ పి ఓ లు,డిపిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ధర్మపురిని సందర్శించిన జిల్లా ఎస్పీ

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంలో ఈనెల 10 న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తుండగా ఉత్సవాల కోసం



కేటాయించిన పలు స్థలాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం సందర్శించి క్యూలైన్లతోపాటు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయంలోని క్యూలైన్లతో పాటు దేవాలయం ముందు ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించి భక్తుల దర్శన విషయంలో స్థానిక పోలీసులకు పలు సూచనలు చేశారు. అలాగే బ్రాహ్మణ సంఘ భవనం పక్కన గల పీఠాధిపతికి చెందిన స్థలంలో స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తుండగా అట్టి స్థలాన్ని ఎస్పీ సందర్శించి భద్రత ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని స్థానిక పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, సీఐ రాంనర్సింహారెడ్డి, ధర్మపురి, వెల్గటూర్ ఎస్సై లు ఉదయ్ కుమార్, ఉమాసాగర్ లు ఉన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఇంటెలిజెన్స్ డీఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం ఇంటెలిజెన్స్ డీఎస్పీ శ్రీధర్ దర్శించుకన్నారు. స్వామివారి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గతంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన ఆయన ప్రస్తుతం హైదరాబాద్లోని లకిడికపూల్ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు.

# ధర్మపురి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్గా శ్రీనివాస్ రెడ్డి

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా ఏ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం కమిషనర్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ ను గురువారం ఏసీబీ అధికారులు అరెస్టు చేయగా, ప్రస్తుతం పెగడపల్లి మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ఏ శ్రీనివాస్ రెడ్డిని ఇంచార్జ్ కమిషనర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విధి నిర్వహణలో పట్టణ ప్రజలు సహకరించి, మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా మహేష్ బాబా సాహేబ్ గీతే

సిరిసిల్ల బ్యూరో, మార్చి 07, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా మహేష్ బాబా సాహేబ్ గీతేను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న అఖిల్ మహజన్ను ఆదిలాబాద్కు బదిలీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా అఖిల్ మహజన్ జనవరి 26, 2023న బాధ్యతలు చేపట్టారు. రెండు సంవత్సరాలకు పైగా అఖిల్ మహజన్ జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారు. గంజాయి అక్రమ రవాణా విషయంలో కఠినంగా వ్యవహరించి ఉక్కుపాదం మోపారు. పోలీసులకు సంబందించి నిత్యం ప్రజలల్లో ఉండేలా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ను ప్రభుత్వం ఆదిలాబాద్కు బదిలీ చేయగా కొత్త ఎస్పీగా ములుగులో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న మహేష్ బాబా సాహేబ్ గీతేను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# గాయత్రి విద్యార్థినికి ఇన్స్పైర్ అవార్డు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్స్పైర్ మనక్ పోటీలలో భాగంగా రోడ్డు ప్రమాదాల ముందస్తు నివారణ అనే అంశంపై చేసిన ప్రయోగానికి పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్కి చెందిన 9వ తరగతి విద్యార్థిని అమీమా తహ్రీం ఎంపికైనట్లు విద్యా సంస్థల చైర్మన్ అల్లెం కి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు ఇన్స్పైర్ అవార్డ్కి ఎంపికైన విద్యార్థినికి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్తోపాటు 10వేల నగదు బహుమతి సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని అమీమా తహరీమ్ను అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, గైడ్ టీచర్స్ సదానందం, శరణ్య, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సభ

## ఆరోగ్యాన్ని నిర్లక్షం చేయొద్దు

### ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

మహిళల సమస్యలు పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం సభ ద్వారా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ లోని జగ్జీవన్ రావ్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మహిళలతో మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో జరిగే ఈ సభకు వస్తే మహిళలకు అన్ని ఆరోగ్య విషయాలు తెలుస్తాయన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, ఊరు.. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు తమ భోజనంలో అన్ని పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమతుల్య ఆహారం తీసుకుంటే మందుల అవసరం ఉండదని.. గర్భిణులు తప్పనిసరిగా కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలే ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుంటే రూ.40 వేలకు పైగా ఖర్చు అవుతాయన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత తదితర వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు పిల్లలను పంపించాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల సందర్శన కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. పలు పాఠ్యాంశాలను ప్రశ్నించగా చిన్నారులు సరైన సమాధానం చెప్పడంతో కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలలోనే అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయడం కోసం అదనపు గది నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



# పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాల్లో చోరి

*శంకరపట్నం ప్రభాతవార్త*

ర్ణుక ఎల్లమ్మ,పోచమ్మ దేవాలయాల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడిన ఘటన మొలంగూర్ గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ,పోచమ్మ దేవాలయాల్లో గుర్తుతెలియని దుండగులు తాళాలు పగల కొట్టి ఆలయంలోకి చొరబడి హుండీల తాళాలను ధ్వంసం చేసి నగదును ఎత్తుకెళ్లినట్లు, శుక్రవారం గ్రామస్తులు తెలిపారు. ఎల్లమ్మ దేవాలయంలో చోరీ జరగడం ఇది మూడో సారీ అని గౌడ సంఘం నాయకులు తెలిపారు.కాగా ఇటీవల కాలంలో గ్రామంలో కెనాల్ కాల్వకు అమర్చుకున్న విద్యుత్ మోటార్లు వరుసగా చోరీకి గురవుతున్నాయి. వరుస దొంగతనాలు కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ్ళలో పోలీసులు గస్తీకాసీ దొంగతనాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# సిపి అభిషేక్ మొహంతి బదిలీ కొత్త కమిషనర్ గా గౌస్ ఆలం

*కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:*

ఎన్నికల బదిలీల్లో భాగంగా కరీంనగర్ కొత్వాల్ గా బాధ్యతలు చేపట్టిన అభిషేక్ మోహంతి శుక్రవారం బదిలీ అయ్యారు. గత కొద్ది రోజులుగా ఏపీ క్యాడర్ గా ఉన్న ఆయనను ఏపీలో రిపోర్ట్ చేయాలని క్యాట్ ఆదేశించిన నేపథ్యంలో కోర్టు ఆశ్రయించగా కొంతకాలం బదిలీ నిలిచిపోయింది. తర్వాత తప్పనిసరిగా ఏపీకి వెళ్లాల్సిందేనని క్యాట్ నిర్ణయించడంతో మరో మారు అభిషేక్ మహంతి బదిలీ తప్పదని అందరూ భావించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడంతో కోడ్ సమయంలో బదిలీ చేయరాదని నిబంధనలు ఉండడంతో బదిలీ నిలిచిపోయింది. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐపీఎస్ బదిలీల్లో కరీంనగర్ కొత్వాల్ గా ఆదిలాబాద్ ఎస్పీగా పని చేస్తున్న గౌస్ ఆలం కు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం కరీంనగర్ సిపిగా ఉన్న అభిషేక్ మోహంతిని తెలంగాణ రాష్ట్ర కేడర్ నుండి రిలీవ్ చేశారు. ఈ నేపథ్యంలో అభిషేక్ మోహంతి బదిలీ తప్పనిసరిగా మారింది. ఇదిలా ఉంటే ఎన్నికల బదిలీల్లో భాగంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కరీంనగర్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అభిషేక్ మహంతి ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు కమిషనరేట్ లో అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపును తీసుకొచ్చారు. నిజాయితీకి మారుపేరుగా నిలిచి ఏళ్ల తరబడిగా వ్యవస్థలో పాతుకుపోయిన సివిల్ సెటిల్మెంట్ల దందాను నిలువరించడంలో పై చేయి సాధించారు. పార్టీలకతీతంగా భూఆక్రమణదారులను 80 మందికి పైగా జైలుకు పంపిన చరిత్ర అభిషేక్ మహంతి సొంతం చేసుకున్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి భూఆక్రమణదారులను కటకటాల్లోకి నెట్టడంతోపాటు బాధితులకు న్యాయం జరగడానికి అన్ని చర్యలు తీసుకోవడంలో సఫలమయ్యారు. చిట్ఫండ్ మోసాలను ఉపేక్షించగా బాధితులకు న్యాయం జరిగేందుకు చిట్ఫండ్ యజమానుల సంస్థల ఆస్తులను ప్రభుత్వ పరం చేసి న్యాయం చేసేందుకు కృషి చేశారు. ఎలాంటి వత్తిళ్లకు తలగకుండా సిబ్బంది సంక్షేమం అధికారుల బదిలీ బాధితులకు న్యాయం చేసేందుకు నిరంతరం ఫిర్యాదుల స్వీకరణ వంటి కార్యక్రమాలతో పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచారు. పోలీస్ స్పోర్ట్స్ మీటిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడా పోటీలను కరీంనగర్లో నిర్వహించి విజయవంతమయ్యారు. పోలీస్ కుటుంబాల కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ క్యాంటీన్ ఏర్పాటుచేసి సిబ్బందికి చేరువయ్యారు. నిజాయితీ కాలం 14 నెలలే: 2012 బ్యాచ్కు చెందిన ఐపిఎస్ అధికారి అభిషేక్ మహంతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి విధి నిర్వహణలో సుదీర్ఘకాలం పనిచేయలేకపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐపీఎస్ గా బాధ్యతలు చేపట్టిన అభిషేక్ మోహంతి తిరుపతి, కడప, హైదరాబాద్ లో పనిచేశారు. నిజాయితీకి నిలకడ ఉండదన్న నానుడి మోహంతి విషయంలో నిజమయింది.13 ఏళ్ల సర్వీస్ లో పట్టుమని రెండేళ్లు కూడా ఎక్కడ పనిచేయలేదు. నన్ను నా నిజాయితీ ని బరించినంతకాలం పని చేస్తానని నిర్మొహమాటంగా చెప్పిన మోహంతి అంతే నిజాయితీగా పనిచేశారు. ఎలాంటి వొత్తిల్లకు తలొగ్గకుండ పని చేసి నేరస్థులు, భూ ఆక్రమణ దారులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. సిబ్బంది సంక్షేమం ,అధికారుల పనితీరుకు గుర్తింపు ఇచ్చి విధులు కేటాయించి బదిలీలు,పోస్టింగ్ లా విషయం లో రాజకీయ జోక్యం లేకుండా చేసిన ఘనత మహంతి దే.. కొత్త కమిషనర్: కరీంనగర్ కమిషనర్ గా రానున్న గౌస్ ఆలం,బిహార్లోని గయాలో జన్మించారు. ఐఐటీ ముంబైలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 2017 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన గౌస్ ఆలం శిక్షణలో పరేడ్ కమాండర్ గా వ్యవహరించి బెస్ట్ ఆల్రౌండర్ అవార్డు సాధించారు. మొట్టమొదటగా ఏటూరునాగారం ఏఎస్పీ గా విధులు నిర్వహించారు. అనంతరం ఖమ్మం ఓఎస్డీగా పనిచేశారు. 2022లో ములుగు ఎస్పీగా పనిచేశారు. 2024 జనవరిలో ఆదిలాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన కరీంనగర్ కమిషనరేట్ కొత్వాల్ గా బదిలీపై రానున్నారు.





# కేశవపట్నం అంగన్వాడి కేంద్రంలో సభ

*శంకరపట్నం, ప్రభాతవార్త*

ంకరపట్నం మండలంలోని కేశవపట్నం 1 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ బత్తుల భాస్కర్ , డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ అనిల్ , గ్రామ కార్యదర్శి నరసయ్య,హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం అన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఆరోగ్య మహిళ కార్యక్రమంపై, షుగర్ బోర్డుపై అవగాహన కల్పించారు. అనంతరం సూపర్వైజర్ అరుణ పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు ,ఆశలు ,తల్లులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

గణితం,సైన్స్ ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపున్నదని విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదుల్లోని విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా విశ్లేషిస్తు వివిధ అంశాలపట్ల పట్టు సాధించాలని కోరారు. పట్టు సాధించిన వారిని వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా పాఠశాలలో వివిధ అంతర్జాతీయ, జాతీయ సంస్థలతో నిర్వహింపబడే పలు పోటీ పరీక్షలకు ఎంపిక చేయడమే కాకుండా వారికి అన్నిరకాలుగా వనరులను కల్పించాలని దీంతో ఉత్తమమైన ఫలితాలు వస్తాయని చెప్పారు.ప్రాథమికంగా విద్యార్థులకు నిపుణుల సమక్షంలో ప్రాథమిక పరీక్ష నిర్వహించి అందులో అద్భుతంగా రాణించిన వారికి బహుమతులతోపాటు నగదు పారితోషకాలు సైతం అందజేస్తారని చెప్పారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన నేషనల్ టీచర్స్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి జి. సహర్ష్, 6వ తరగతి, బంగారు పతకం తో పాటు ప్రశంసా పత్రం,డి. చంద్రహాస్ 6వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం, యన్.సహర్ష్ 7వ తరగతి, బంగారు పతకం ప్రశంసా పత్రం, ఇ. లిఖిత్ కుమార్, 7వ తరగతి, రజత పతకం ప్రశంసా పత్రం, కృష్ణ ప్రతీక్, 9వ తరగతి బంగారు పతకం ప్రశంసా పత్రం, జి. హేమంత్ జాదవ్, 9వ తరగతి, రజత పతకం ప్రశంసా పత్రం,జి. సాయి సంహిత్, 8వ తరగతి, బంగారు పతకం జాతీయ స్థాయి 2వ ర్యాంకు సాధించినట్లు వెల్లడించారు. విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కార్మికుల వేతనం చెల్లించాలి..

### ఎంపిడివోకు వినతి పత్రం అందజేత..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయితీ కార్మికులు ఎడతెరపిలేకుండా కరోనా లాంటి కష్టకాలంలో కూడా తమ వంతు గ్రామాలలో, పట్టణాలలో చెత్త సేకరణ, మురికి కాల్వల శుభ్రం చేయడం వంటి పనులు ఎన్నో చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా వృత్తి నిబద్ధతతో పనులు చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనం చెల్లించడం లేదని, జివో 60 ప్రకారం 16వేల వేతనం చెలి ంచవల్సి ఉండగా గత మూడు నెలల నుండి



వారికి వేతనాలు చెల్లించడం లేదని శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ జివో నెంబర్ 60 ప్రకారం పారిశుద్య కార్మికులకు 16వేల వేతనం చెల్లించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గ్రామపంచాయితీ కార్మికులకు గ్రీన్ చానల్ ద్వారా జనవరి నెల నుండి నేరుగా కార్మికుల ఖాతాలలో వేతనం చెల్లిస్తామని డిసెంబర్ నెలలో హామీలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి మూడు నెలలు గడుస్తున్న కార్మికులకు వేతనాలు అందడంలేదని, ఒక్కొక్క గ్రామపంచాయితీలో రెండు మూడు నెలల నుండి వేతనాలు అందడం లేదన్నారు. కార్మికులకి కనీస భద్రత పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేదన్నారు. ప్రతి కార్మికుడికి 15లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికుడికి కనీస వేతనం 24,000 ఇవ్వాలని కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికులు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయితీ కార్మికులకు ప్రత్యేక బడ్జెటును కేటాయించి, వేతనాల కోసమై చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి కార్మికులు డిమాండ్ చేసారు. లేనియెడల కార్మికులు మరో పోరాటానికి సిద్దమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల అధ్యక్షులు ఎండిగ రామారావు, నాయకులు లడ్డునూరి కుమార్, మేకమల్ల రాము, సంపత్, వాసాల సారయ్యా, సంజీవ్, రవి, రాజకొమురయ్యా, రాజు, తిరుపతి, మైపాల్ రెడ్డి, ఉమా, వనిత, ఆలీమా, స్వప్న, రాజమణిలతో పాటు పలువురు ఎంపిడివో వినిత పత్రం సమర్పించారు.

## మృతురాలికి న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యుల ఆందోళన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

పెళ్లి ఊరేగింపు సంఘటనలో గాయపడి మృతి చెందిన బాకారపు ఉమ కుటుంబానికి, సంఘటనలో గాయపడ్డ వ్యక్తులకు నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువుల కథనం ప్రకారం.... గురువారం మెట్ పల్లి గ్రామంలో ప్రభాకర్ కుమార్తె వివాహం అనంతరం పెళ్లి భరాత్ జరుగుతుండగా కారు డ్రైవర్ వల్ల పెళ్లి భరత్ చూస్తున్న ఉమ, ఆమె కుమార్తె నికిత లను కారు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో గాయపడ్డ ఉమను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో ఆమె మరణించిందని అన్నారు. ఉమ మృత దేహాన్ని తీసుకొని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకొని వచ్చినప్పటికి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కానీ, పెళ్లి వారు కానీ స్పందించడం లేదని, ఈ సంఘటనలో ఒక మహిళ ప్రాణం పోయినా పట్టించుకోని వారి పై చర్యలు తీసుకోవాలంటూ ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తన సిబ్బందితో వచ్చి బాధితులతో మాట్లాడి వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

## కార్యకర్తల కృషితోనే పార్టీ బలోపేతం

**వీణవంక, ప్రభాత వార్త:**

కార్యకర్తల కృషితోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతంమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం



వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. గ్రామ అధ్యక్షునిగా రాపర్తి రవి, ప్రధాన కార్యదర్శి గా మునిగాల రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగుర వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ లు మధుకర్, అనూష సతీష్, మాజీ ఉప సర్పంచ్ గెల్లు శ్రీనివాస్, నేతలు చేపురి రాజు, గౌరిశెట్టి రమేష్, తాళ్ళపల్లి సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ బైక్ షో రూమ్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో అదే గ్రామానికి చెందిన మహమ్మద్ నసీరుద్దీన్ ఏఎల్ఎం ఎలక్ట్రికల్ బైక్ షో రూమ్ ఏర్పాటు చేయగా శుక్రవారం దీనికి ముఖ్య అతిథిగా జమ్మికుంట వ్యయసాయ మార్కెట్ కమిటి చైర్మన్ స్వప్న సదానందం, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమ్మిడి




రాకేష్ రెడ్డి లు వేర్వేరుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ లాంటి షో రూమ్ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు సువర్ణావకాశం అన్నారు. రాబోయే కాలమంత ఎలక్ట్రికల్ వాహనాలదేనని, దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు సతీష్, రషీద్, మాజీ ప్రజా ప్రతినిధులు జక్కు నారాయణ, ఎనగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు పోతరవేన సతీష్, మద్దుల ప్రశాంత్, ఏలే మధుసూదన్, బిజెపి నేత అఖిల్ తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## రాయితిని సద్వినియోగం చేసుకోవాలి

### -- మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

అనాథరైజ్డ్ లే అవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31.2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితి లభిస్తుందని, ప్రభుత్వం జీవో నెం 28, తేది 20.02.2025 న జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ లో తెలియజేసి తమ సందేహాలను నివృత్తి చేసుకొనగలరని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ లో 25 రాయితి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## హుజూరాబాద వార్త



## మహిళా సాధికారతే బిజెపి లక్ష్యం..

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రమారెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ప్రతి వ్యక్తి మనుగడలో ముఖ్య పాత్రలు పోషిస్తున్న మహిళ మణులకు ఓ ప్రత్యేక రోజున కేటాయించడం శుభసూచికమని, ఈ సందర్భంగా పలు వృత్తులలో సేవలందిస్తున్న వారిని సన్మానించడం చాలా సంతోషకరమని శుక్రవారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రామారెడ్డి అన్నారు. గత 10 సంవత్సరాలుగా దేశంలో మహిళా సాధికరతే లక్ష్యంగా వారిని ఆర్థికంగా ఎదుగడం కోసం భారతీయ జనతా పార్టీ అన్ని రాష్ట్రాలలో



మహోన్నతంగా కృషి చేసున్నదని రమారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుందని ఒక తల్లిలా మొదలుకుని, చెల్లి, భార్య, అక్క, గురువు, ఇలా ఎన్నో రకాల బాధ్యతలు అలవోకగా చేయగలదని ఆమెలోని గొప్పతనం ఎంటంటే ఒక వైపు ఇంటిని చక్కపెట్టుకోవడంతో పాటు సమాజంలో ఎన్నో పాత్రలు పోషిస్తూ మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలు కూడా అమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుందన్నారు. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు అకాశాన్నంటాయన్నారు. దేశ ఆర్థికాభివృదిల్లో వారి పాత్ర చాలా కీలకమని, ఇంకా మహిళల కోసం ప్రభుత్వాలు కల్పించాల్సిన సంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయన్నారు. అవి సామాజిక ఆర్థిక సాంస్కృతిక, రాజకీయ రంగంలో వారు సాధించిన విజయాలను గౌరవించడం, లింగ సమానత్వం, విద్య, నాయకత్వంలో సమాన అవకాశాలు కల్పించడం. గృహహింస, లైంగిక వేదింపులు, మానవ అక్రమ రవాణా నిర్మూలించడం, ఆర్థిక సాధికరతలో భాగంగా వేతనంలో లింగ అంతరాన్ని తగ్గించాలన్నారు. రాజకీయ భాగస్వామ్యం పెంచే విధంగా ప్రభుత్వంలో మహిళల భాగస్వామ్యం విస్తరణ చేయాలన్నారు. నిజానికి మహిళల కోసం రాజకీయ అవకాశాలు కల్పించినప్పటికి వారి స్వంతత్ర్యతను కోల్పోయి సగటు భర్త చాటు భార్యగా ఉండి వారికి కల్పించిన అవకాశంలో న్యాయం చేయలేకపోవుచున్నారని, వారికి న్యాయం చేయడం కోసం మార్పు తీసుకువచ్చి మహిళలకు కేటాయించిన అవకాశాలు వారే సద్వినియోగం చేసుకుని, తమ బాధ్యతలు తామే నిర్వర్తించే విదంగా వారికి అవగాహన, అవకాశం కల్పించాలన్నారు. బాలికలకు మహిళలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, విద్య అవకాశాలు కల్పించాలన్నారు. ఇవి అన్ని ప్రభుత్వాలు అమలు చేయడం ద్వారా మరింత పూర్తి స్థాయిలో మహిళా సాధికరతకు అవకాశం ఉంటుందని జిల్లా అధికార ప్రతినిధి రమారెడ్డి అన్నారు. అనంతరం ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రతి మహిళకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డు లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ రోడ్డు పక్కన ఆగి ఉన్న మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది. అనంతరం పక్కనే ఉన్న పాఠశాల గోడను ట్రాక్టర్ ఢీ కొట్టింది. ట్రాక్టర్ ఢీకొన్న వేగానికి గోడ పిల్లర్ సైతం విరిగిపోయింది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు ఎగిరి కింద పడ్డారు. ఈ సంఘటనలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న యాకూబ్ కు తీవ్ర గాయాలు కాగా ముజాహిద్ కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే యాకూబ్ ను 108 లో ప్రథమ చికిత్స అనంతరం జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా జన ఔషది దినోత్సవ వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని పి.హెచ్.సి లో శుక్రవారం జాతీయ జనౌషది దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పిఎం భారతీయ జనౌషధి పరియోజన కార్యక్రమం కింద జానౌషది దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. జనరిక్ మందులు అత్యంత నాణ్యమైనవని, చౌక ధరలో దొరుకుతాయని, దేశమంతా జనౌషది మందుల దుకాణాలు ఉన్నాయని, వాటిని వినియోగించాలని అన్నారు. ఈ మందులు బ్రాండెడ్ మందుల కంటే 50, 60 శాతం తక్కువగా లభ్యం అవుతాయని, ఆరోగ్య భద్రతకు ఆరోగ్య పరిరక్షణకు చక్కగా ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలందరూ జనరిక్ మందులను వాడటాన్ని అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మధు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, ఎంపిహెచ్ వో విజయేందర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# ఆటల పోటీలతో ఆరోగ్యం, పోటీతత్వం

## సింగరేణి ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య

### ఎన్‌సిఓఏ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఆటల పోటీలతో ఆరోగ్యం, పోటీతత్వం పెరుగుతుందని సింగరేణి ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆర్జీ2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్‌సిఓఏ క్లబ్‌లో మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలందరూ కలిసి మెలిసి స్నేహ భావంతో పని చేయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. మహిళలతో కలిసి స్వయంగా పోటీల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. విజేతలకు ఈ నెల 12న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో ఆర్డినేటర్ బి.దేవరెడ్డి, ఎన్‌సిఓఏ క్లబ్ సెక్రెటరీ కల్పనా, సభ్యులు సృజన, లతా తదితరులున్నారు.

# పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తాం : ఎమ్మెల్యే

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టారు.గతంలో ప్రజలను మభ్యపెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చి ఇల్లు ఇవ్వకుండా మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నాం.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మడమ తిప్పకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నాం.త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.జూలపల్లి మండలంలోని కోనరావుపేట గ్రామంలో శుక్రవారం రోజున నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించి స్థానిక నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ జూలపల్లి మండలంలోని కోనరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు 144 మందికి మంజూరు కాగా 18 మందికి ముగ్గు పోసినట్లు తెలిపారు.జూలపల్లి రెవెన్యూ నుండి విడదీసి ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. 9 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిందని తెలిపారు.రైతులందరికీ రైతు భరోసా 90 అమలు జరిగిందని అన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నాలుగు దశల్లో ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మజ ,తాసిల్దార్ స్వర్ణలత,ఎంపీవో అనిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సమా రాజేశ్వర్ రెడ్డి,దుగ్యల సంతోష్ రావు,జూలపల్లి మార్కెట్ ఛైర్మన్ గండు సంజీవ్,పుల్లూరి వేణుగోపాల్ రావు,లోక జలపతి రెడ్డి,మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి,దారబోయిన నర్సింగ్ యాదవ్, కొమ్ము పోచాలు,హర్షణపల్లి వెంకటేశ్వర్ రావు,అమ్ముల రాజమల్లు,మెతుకు కాంతయ్య,పొట్యాల శంకర్, సిరికొండ కొమురయ్య,ఈర్ల స్వామి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లకార్డులతో సిఐటియు నేతల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న దళిత మహిళా, ఆశా వర్కర్ జగిత్యాల జిల్లా వద్దే లింగాపూర్ వద్ద తన విధులు నిర్వర్తించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆమెను బలవంతంగా ఎత్తుకు వెళ్లి బలాత్కారం చేసిన నిందితున్ని పోలీసులు వెంటనే అరెస్టు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠినంగా శిక్షించాలని, బాధిత నిరుపేద దళిత మహిళ కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, ఇలాంటి ఘటనలు ఇక ముందు జరగకుండా పోలీసు యంత్రాంగం తగిన భద్రత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్, సునీత, లక్ష్మణ్, లక్ష్మయ్య, రాణి, దేవమ్మ, సమ్మి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేతల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య ఘన విజయం సాధించడం పట్ల రామగుండం కార్పొరేషన్ 32వ డివిజన్‌లో పార్టీ ఇన్‌ఛార్జి బొడ్డుపల్లి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ విజయం బిజెపి పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. గెలుపొందిన అభ్యర్థుల నాయకత్వంలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల అభివృద్ధికి బిజెపి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు అబద్ధాలు, 66 మోసాలతో గద్దనెక్కిందని, కాంగ్రెస్‌కి ఇది చెంపపెట్టని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి మణికంఠ, కంచర్ల శ్రీకాంత్, బొడ్డుపల్లి భరత్ కుమార్, గులిగం ప్రణయ్ కుమార్, సాగర్ల తేజ, అమీర్ శెట్టి, ఆకాష్, దాసరి సన్నీ, మామిడి రమేష్, బొడ్డుపల్లి రవి, జంపాల శ్రీనివాస్, జంపాల రవి తదితరులున్నారు.

# సింగిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం




యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రెమెడియేషన్ మేషర్స్ క్రింద సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్‌ఓటూజీఎం ఎం.రాముడు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముందు ఆయన మాట్లాడుతూ సింగరేణి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతే కాకుండా, పరిసర ప్రభావిత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం, సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. అందులో భాగంగానే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణుకుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, డాక్టర్ ప్రశాంత్, సింగిరెడ్డిపల్లి పంచాయతీ సెక్రెటరీ నజ్మా, ప్యారా మెడికల్ సిబ్బంది, సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

౹ గోదావరిఖని, ప్రభాతవార్త.

నేడు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే లోక్ అదాలత్‌ను అందరూ విజయవంతం చేయాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి, ఇన్‌ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇరువర్గాల రాజీతో ఒకరు గెలిచి, ఒకరు ఓడినట్టు కాదని అన్నారు. ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ కాగల చెక్ బౌన్స్ కేసులు, గృహహింస, వరకట్న వేధింపుల, వాహన ప్రమాద భీమా కేసులతోపాటు, ఇతరత్రా క్రిమినల్ కేసులు ఇరువర్గాల సాయిధ్యతో రాజీ కుదుర్చుకోవచ్చన్నారు.

# పెద్దపల్లి వార్త

# ఆంగ్ల పరీక్ష ప్రశాంతం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 5043 మంది హాజరు కావాల్సి ఉండగా, 4884 మంది హాజరు కాగా, 159 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 96.84 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని జరిగిందని తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు.

# విద్యార్థుల మాతృమూర్తులకు క్రీడా పోటీలు




గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని మార్కండేయకాలనీలోని కృష్ణవేణి హైస్కూల్‌లో చదివే పిల్లల మాతృమూర్తులకు క్రీడా పోటీలను శుక్రవారం నిం హ్వించారు. ముఖ్య అతిథిగా పాఠశాల 2డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం అలుపెరుగని పనుల్లో నిమగ్నమై ఉన్న మహిళలకు కాస్త ఊరట కలిగించేందుకు, వారి మానసిక ఉల్లాసానికి ఇలాంటి పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళల్లో క్రీడా స్ఫూర్తి, పోటీతత్వం, ఉల్లాసం, ఉత్సాహం నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థుల మాతృమూర్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మరమ్మత్తులు చేయించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్స్ కు మరమ్మత్తులు చేయించి తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి డిమాండ్ చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదని, సిగ్నల్ 2లైట్స్ పనిచేయకపోవడంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రజలు రోడ్డు దాటే పరిస్థితి ఏర్పడిరదని తెలిపారు. ఉదయం డ్యూటీలకు వెళ్ళే వారు, పాఠశాలలు, కాలేజీలకు వెళ్ళే విద్యార్థులు, వ్యాపార వర్గాలు వారు రోడ్డు దాటుతుంటారని తెలిపారు. ప్రధానంగా ఎన్టీపీసీ గేట్ నెంబర్ 2 మేడిపల్లి సెంటర్, టీటీఎస్ గేట్, ఎఫ్‌సిఐ ఎక్స్ రోడ్డు వద్ద ప్రమాదాలు జరుగుతుంటాయని, సిగ్నల్స్ పని చేయని కారణంగా ట్రాఫిక్ కంట్రోల్ ఉండటం లేదని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ కు పని చేసేలా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, అలాగే ఎన్టీపీసీ గేట్ 2 వద్ద బారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగుల తరహాలో వేతనాలు చెల్లించాలి

**జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య**

చందుర్తి,మార్చి07: ప్రభాతవార్త :



గ్రామపంచాయతీలలో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో వేతనాలు ఇవ్వాలని జిల్లా పంచాయతి కార్మికుల సంఘం అధ్యక్షులు మల్యాల నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రదీప్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి నుండి గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు నేరుగా ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తానని ప్రకటించిందని, మూడు నెలలు కావస్తున్న వేతనాలు అకౌంట్ ద్వారా చెల్లించడం లేదన్నారు. ఎస్టీవోలో నిలిచిపోయిన కార్మికుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కార్మికుల భద్రత దృష్టిలో పెట్టుకొని ఒక పూట మాత్రమే పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించడం లేదని, కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడికి 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్న మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు గద్దం ప్రదీప్, లచ్చయ్య అన్ని గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

చందుర్తి, మార్చి7: ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కొంకటి రవి యూత్ ఆక్షన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సోసైటీ ఎన్జీవో ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఏకగ్రతతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్, గుర్రం మల్లారెడ్డి ఉపాధ్యాయులు అంబటి శంకర్, ఎస్. శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ సుజాత,గంగాభవాని, పద్మ, హరి ష్మమాదవి పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్‌టిఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరినీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడారు. మహిళా సాధికారిక సమాజాన్ని నిర్మించాలని అన్నారు. స్త్రీలను గౌరవించడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కన్న ప్రవీణ్ కుమార్, టిఆర్‌టిఎఫ్ కొనరావుపేట మండల బాధ్యులు విక్కుర్తి హనుమాన్లు గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల బాధ్యులు పులి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుల



వేముల జ్ఞానేందర్, చకినాల భాస్కర్, ఉచ్చిడి పద్మారెడ్డి, ఉపాధ్యాయినీలు వనిత, సబితా, స్వాతి, శ్రీదేవి, రాజమణి, రేణుక, ప్రవళిక, శారద, మంగళ, చందన, అఖిల, శారద, సంధ్యారాణి, పద్మావతి, రమ్య, కృష్ణవేణి, కవిత తదితరులున్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ

కొనరావుపేట, ప్రభాతవార్త.



గామ పౌండేషన్ సిఇఒ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు చొప్పదండి నియోజక వర్గ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లయ్యల ఆధ్వర్యంలో కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో ఫౌండేషన్‌లో సభ్యత్వం తీసుకున్న 10 కుటుంబాలకు శుక్రవారం ఆహార భద్రతలో భాగంగా మొదటి విడత నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీపల్లి శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, మోటివేషన్ స్పీకర్ సింగం సురేష్ తదితరులున్నారు.

## ఎస్సీ వర్గీకరణను ఏబిసిడిలు గా వర్గీకరించాలి

చందుర్తి, మార్చి7 :ప్రభాత వార్త:

వర్గీకరణను మూడు గ్రూపుల కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తర్రే శంకరయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి డప్పు చప్పుళ్లతో తరలివెల్లి తాహా సిల్దార్ శ్రీనివాస్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ జస్టిన్ షామీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నెవేదికలో ఉన్న లోపాలను సవరించి, ఏస్సీ వర్గీకరణ పూర్తి చేయ్యాలన్నారు. మాదిగలకు రాష్ట్ర మంత్రి వర్గం లో ఇద్దరికి స్థానం కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ మూడు గూపులుగా కాకుండా ఏబీసీడీ లుగా వర్గీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లింగంపల్లి బాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై పారుతున్న మురుగు

**- ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని యాదవ కాలనీలో గల ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లే రోడ్డుపై మురుగు పారుతుంది. గ్రామంలోని ఈ మార్గంలో సైడ్ డ్రైన్ లేని కారణంగా ఇండ్లలో ప్రజలు వాడుకున్న నీరు పూర్తిగా వచ్చి రోడ్లపై చేరుతుంది. దీంతో రోడ్డుపై గుంతల్లో మురుగు చేరి నిలుస్తుంది. అంతేగాకుండా ఆ గుంత మురుగు నీటితో నిండాక రోడ్డుపై పారుతుంది. రోడ్డుపై పారుతున్న మురుగు దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో స్థానికంగా ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాకుండా కాలినడనక, వాహనాలపై వెళ్లే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డుపై పారుతున్న మురుగుతో దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో విష జ్వరాల సోకే ప్రమాదం ఉంది. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షులుగా లింగరెడ్డి

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులుగా ముస్కు లింగారెడ్డి ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘ భవనం లో సభ్యుల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముస్కు. లింగారెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల. నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కళ్లెం రవీందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి గడ్డం గంగారెడ్డి, కోశాధికారి కనుకుట్ల శ్యామ్ సుందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ముస్కు రాజిరెడ్డి, గడ్డం నందిరెడ్డి, వెల్మ జగన్ రెడ్డి, సరసాని స్వామి రెడ్డి, సలహా దారులు గా కనుకుట్ల లింగారెడ్డి ,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ముస్కు కొండాల్ రెడ్డి ,పోరెడ్డి బుచ్చి రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లింగరెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకరంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులు చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

చందుర్తి, మార్చి 7 : ప్రభాతవార్త:



పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు చేసిన సేవలు గుర్తింపునిస్తాయని చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుజాత అన్నారు. చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన విక్కుర్తి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుని గా పదోన్నతి పై ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన కట్కూరి ముఖేష్ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కడారి నరేష్ లను పూలమాలు, శాలువా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ 100 పూర్తి చేసిన సెర్ప్ వివోఏలను, సీసీలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ రాజ్ కుమార్, గోల్డ్ అప్రైజర్ ముమ్మడి స్వామి, ఇంచార్జ్ ఏపిఎం పద్మ, వివోఏలు నర్మద, అన్నపూర్ణ, స్వప్న, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.



## షోకాజ్ నోటీసులు అందుకున్న అధికారులకు ఉపశమనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇంటర్మీడియట్ ప్రశ్నా పత్రాలు ,సమాధాన పత్రాల తరలింపుకు ఫోర్ వీలర్స్ కు బదులు త్రి వీలర్స్ ఉపయోగించారంటూ జిల్లా కలెక్టర్ నుండి షోకాజ్ నోటీసులు అందుకున్న పదిమంది సిఎస్ లు, 10 మంది డిఓలకు ఉపశమనం లభించింది. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , ఇంటర్ బోర్డు కార్యదర్శి, ఇంటర్ బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ లకు ఆన్లైన్ లో వినతి పత్రాలు సమర్పించారు. ఫోర్ వీలర్ల వినియోగానికి ఎదురవుతున్న ఇబ్బందులను గురించి వివరిస్తూ.. అవసరమైన చోట వాహనాలను ప్రభుత్వమే సమకూర్చాలని కోరారు. షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని వినతి పత్రంలో విన్నవించారు. స్పందించిన ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి గార్లతో ఫోన్లో మాట్లాడారు. షోకాజ్ నోటీసుల విషయంలో తదుపరి చర్యలు ఏమి లేకుండా సమస్యను సానుకూలంగా పరిష్కరించారు. క్లోజ్డ్ ఫోర్ వీలర్ వెహికల్స్ అందుబాటులో లేని పరీక్షల నిర్వహణ సిబ్బంది సంబంధిత జిల్లా అధికారులకు సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. తమ వినతికి సత్వరమే స్పందించి, ఉపశమన చర్యలు తీసుకున్న ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, టిజిజెఎల్ఏ475 రాష్ట్రఅధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ గార్లకు అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాల తిరుపతిరెడ్డి, అత్తినేని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సమర్ధవంతంగా, ప్రశాంతంగా నిర్వహించడం లో అధికారులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు.

## యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలని ఉద్దేశంతో ఇస్రో యువిక కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

జగిత్యాల పట్టణంలో 9 వ తరగతి విద్యార్థులకు ఇస్రో ఆధ్వర్యంలో యువ విజ్ఞాన్ కార్యక్రమం 2025 తో భావి భారత శాస్త్రవేత్తల తయారీకి చక్కటి అవకాశం కల్పిస్తుంది ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులు ఫిబ్రవరి 24నుంచి మార్చి 23 2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ జరుగుతోంది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పాఠశాల విద్యార్థుల కోసం యంగ్ సైంటిస్ట్ లను తయారు చేయాలని ఉద్దేశంతో యువ విజ్ఞాన్ కార్యక్రమం(యువికా ) 2025 పేరిట ఈ కార్యక్రమాన్ని 2019 నుంచి నిర్విరామంగా కొనసాగిస్తున్నారు పాఠశాల విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికత అంతరిక్ష శాస్త్రం పై అవగాహన వాటిని నిజ జీవితంలో ఉపయోగించుకోవడం వంటి ప్రాథమిక జ్ఞానం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నది యంగ్ సైంటిస్టుల పేరిట ఈ కార్యక్రమం కోసం ఫిబ్రవరి 24 2025 నుండి మార్చి 23 2025వ తేదీ వరకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తుల ను స్వీకరిస్తున్నది

## శ్రీ సూర్య ధన్వంతరియే దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల వార్త అర్బన్:



శుక్రవారం రోజున శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో ఈ రోజు కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ధార ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరుగుతుంది. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించ బడును. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును. దీనికి ఎలాంటి రుసుము లేదు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. మరియు రవాణా సౌకర్యం కలదు. అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయ గలరు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన, అద్యక్షులు పాల్తెపు శంకర్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, ఆలయ పర్యవేక్షకులు గట్టు రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకా ఘనంగా నిర్వహించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ఉపాధ్యాయురాలకు, మరియు మహిళ వంట సిబ్బందికి, మహిళ స్కావెంజర్ కు ప్రోత్సహించి గౌరవప్రదంగా ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ సమాజంలో మహిళల యొక్క ప్రాధాన్యత గొప్పదనం మహిళల చదువు, బాధ్యతలు అన్ని రంగాలలో విజయం సాధించడం గురించి విద్యార్థులకు అవగాహన చేశారు, అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చెసి మహిళా దినోత్సవం గురించి మహిళల గొప్పతనం గురించి సమాజంలో మహిళలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత గురించి వివరించి తెలిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయురాలు ఏం. రమాదేవి, భోగ నాగరాణి ,బి .స్వరూప, బి .లలిత బి. మోనిక, వంట సిబ్బంది మల్లవ్వ ,లక్ష్మమ్మ మరియు స్కావెంజర్ లక్ష్మి పాల్గొన్నారు.

## ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

బుగ్గారం మార్చి (ప్రభాతవార్త):



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని ప్రభుత్వ వివిధ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపాస్ బుగ్గారం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు, ఎంఆర్సి మహిళా సిబ్బందికి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపాస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్, మండల తపస్ ప్రధాన కార్యదర్శులు, సతీష్, ప్రసాద్ అశోక్ ,కిషోర్, రఘునందన్, ప్రణీత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి మండలం రాయపట్నం గ్రామ శివారు నగల గోదావరి నదిలో శుక్రవారం గుర్తుతెలియని శవం లభ్యం కావడంతో పోలీసులు శవాన్ని నదిలో నుండి బయటికి తీయించారు. మృతుడి వయస్సు సుమారు 35 నుండి 40 ఏళ్ల వరకు ఉండగా, మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల దృష్టా శనివారం విధ్యుత్ సరఫరాకు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకూ ఎండపల్లి రాజారాంపల్లి, గుళ్లకోట, చర్లపల్లి, కొండాపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు,

## నేడు విద్యుత్ అంతరాయం

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి ధర్మారం టీజీ ఎన్ పీడీసీఎల్ ఏఈ మహమ్మద్ ఖాసీం, ప్రకటన ప్రతి నెల రెండవ శనివారం రోజున మరమ్మతులు ఉన్నందున ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు ధర్మారం, మల్లాపూర్ మరియు కొత్తూరు సబ్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున వినియోగదారులు సహకరించగలరు.




## ప్రశాంతంగా ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లీష్ పరీక్ష

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంలో శుక్రవారం మూడవ రోజు ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. మండలంలో మొత్తం 170 మంది విద్యార్థులకు గాను 163 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. మరో 7 గురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు.

## మంథని పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించాలి

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణ ప్రజలకు గత మూడు రోజులుగా త్రాగునీరు రాకపోవడంతో తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నారు. శ్రీపాద కాలనీ, గంగాపురి, శ్రీ రామ్ నగర్ లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతు న్నారు. ప్రజలకు త్రాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ అధికారులు వాల్స్ కు మట్టి పోయడం వల్ల నీరుసరఫరా కాక ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహించిన మిషన్ భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .మంత్రి ఇలా కాలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడడం బాధాకరమని, ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి మంథని పట్టణ ప్రజలకు వెంటనే త్రాగునీరు అందించడంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు బావు.రవిలు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో వి జమున రాణి రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరంలో పదవి విరమణ చెందుతున్న శశికళ స్కూల్ అసిస్టెంట్ సోషల్ జడ్పీహెచ్ఎస్ మోతే, జయప్రద స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జడ్పీహెచ్ఎస్ మెట్పల్లి (బాయ్స్ ) గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర ఉపాదక్షులు వసంత ,అనిత , చందన, రాష్ట్ర కార్యదర్శి అనూజా, జిల్లా అసోసియేట్ అద్యక్షులు ప్రశాంతి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, మండల అధ్యక్షులు విద్య దేవి, కార్యదర్శి పద్మ, సునీత, సరోజన ,తరంగిణి, నాగరాణి,సుజాత,శ్రీలత,రచన,రజనీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# అంబేద్కర్ని అవమానపరిచిన వారిని కఠినంగా శిక్షించాలి

**పెగడపల్లి, ప్రభాతవార్త:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానపరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నగునూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమాన పరిచారని మండలంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలిపారు. నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి లక్ష్మీరాజాం, ఇరుగురాల భూమేష్, దీకొండ మహేందర్, బాలే అంజయ్య, కొత్తూరి బాబు, మోదుంపెల్లి అంజయ్య, శనిగరాపు ప్రవీణ్, బోమ్మెన ఆటో స్వామి, బొమ్మెన వినోద్, తడగొండ అంజయ్య, సుంకేప్రకాష్, దూల దుబ్బ



య్య, ఆరెల్లి నారాయణ, లింగాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్సీ విజయోత్సవ బిజెపి శ్రేణుల సంబరాలు

**బుగ్గారం ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ఐదువేల పైచిలుకు ఓట్లతో గెలుపొందడం జరిగింది బుగ్గారం మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బాణాసంచి పేల్చి నోరు తీపి చేసుకున్నారు బిజెపి మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులు గౌరవ పదవైన ఓటు బిజెపికి ఓటు వేయడం జరిగిందన్నారు పట్టభద్రులు ఎంతో ఆలోచించి ఓటు బిజెపి కేసి గెలిపించారని అన్నారు ఈ విజయం ఆలోచనసీయమైన విజయమన్నారు ఇదే తొలిమెట్టుగా భావిస్తున్నామన్నారు కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ మంచే రాజేష్ , సుంకం ప్రశాంత్.. మందపల్లి శ్రీనివాస్ హైలేను లచ్చన్న సునీల్ పోషరాజు లింగారెడ్డి గంగాధర్ మధు నరేష్ తదితరులు పాల్గొన్నారు

---

# ఆర్యవైశ్యులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**ఎండపల్లి, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సమావేశంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సముద్రాల రమేష్ గుప్తా మాట్లాడుతూ, తెలంగాణ ఆర్యవైశ్యులకు ఆర్య వైశ్య మహాసభ అమరవాది లక్ష్మీనారాయణ బేషరతు గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షుడిగా తను పనికిరాడని, తెలంగాణ ఏర్పడక ముందు నుండి ఇప్పటివరకు మీరే ఆర్యవైశ్య మహాసభ చలామణి అవుతున్నారు కానీ, ఏ ఒక్క ఆర్యవైశ్యులు కూడా మీ మీద అధ్యక్షుని హోదాలో మిమ్మల్ని ఇష్ట పడడం లేదు, అలాగే ఇటీవల తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా పోటీలోకి



వచ్చిన వ్యక్తి నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన మిడిదొడ్డి శ్యాంసుందర్ పోటీలో ఉండగా మరి అతనిని ఏదో ఒక సాకు పేరుతో, ఇబ్బంది పెట్టి పోటీ లేకుండా చేయడం అలాగే మీరు ఇంతవరకు ఆర్యవైశ్య మహాసభకు చేయాల్సింది ఎంతో ఉన్న చేసింది ఏమీ లేదని, ఇకనైనా మీరు పదవి నుండి తప్పుకొని వేరే ఒకరికి పదవిని న్యాయ బద్ధంగా అప్పజెప్పి ఏకగ్రీవంగా ఆమోదం పొందితే మీకే గౌరవంగా ఉంటుందని , అలాగే ఇంతకుముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆర్యవైశ్య బిడ్డలను ప్రోత్సహించాల్సింది పోయి ఎన్నికలు అయిపోయిన తర్వాత ఎవరెవరు గెలిచారు అని లెక్కలేసుకొని చిన్న శాలువా కప్పి చేతులు దులుపుకున్నారు, అలాగే ఒక సందర్భంలో ఆర్యవైశ్య జాతిని కించపరిచే విధంగా వాక్యాలు చేశారు ఆ వాక్యలు వెనక్కి తీసుకొని మీడియా ముందు ఆర్యవైశ్యులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా, ముత్యం శ్రీను తదితరులు పాల్గొన్నారు

---

# పిఆర్ టీయు నూతన కార్యవర్గం నియామకం

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపీపీఎస్ (పడకల్) ఎస్జిటి గా విధులు నిర్వహిస్తున్న మామిడి సంతోష్, జిల్లా కార్యద ర్శులుగా బైరిశెట్టి ధర్మేందర్ఎంపీపీఎస్ (ముంజంపల్లి), రామోజి. సంతోష్, ఎంపీపీఎస్( సూరారం ) మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దెందుకూరి జగన్నాథరావు, ఎంపీపీఎస్ (కొత్తపేట) ను నియమించినట్టు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనందరావు యాళ్ల అమర్ నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మమ్మల్ని నియమించిన జగిత్యాల జిల్లా పీఆర్టియు టీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మ. రవి జోగం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకం పట్ల పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

---

# ధర్మారం వ్యవసాయ మార్కెట్లో కందుల కొనుగోళ్లు ప్రారంభం

**-ప్రభుత్వం విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మారం ప్రభాతవార్త:**



ధర్మారం మండల ధర్మపురి వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని అధికారులు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోళ్లకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులు కేవలం వరి మాత్రమే కాకుండా ఇతర పంటల సాగు వైపు కూడా దృష్టి సారించాలని, కొనుగోళ్ల విషయంలో ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

---

# ధర్మపురి వార్త

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఎండపల్లి ప్రభాతవార్త:**



మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల విజయాలను గౌరవిస్తూ, మహిళా హక్కులను ప్రోత్సహించే విధంగా మహిళల విశ్వాసాన్ని పెంచడానికి, వారు ముందంజలో ఉండేలా ప్రేరేపించడానికి మహిళా దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ కెనాల్ శిలు



## మెక్కి పట్టిపోయిన షట్టర్లు

**బుగ్గారం ప్రభాతవార్త:**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం నుండి గోపులాపూర్ మద్దనూరు మీదుగా వెళ్లే పెద్ద కాలువ ఎస్సారెస్పీ డి 53 /21లికేనాల్ లో మూడున్నర ఫీట్లు నీళ్లు వస్తున్నాయి గోపులాపూర్ ఎల్లమ్మ గుడి బ్రిడ్జి వద్ద నుడి గోపులాపూర్ మద్దునూరు బోన్ చెరువు వరకు గోపులాపూర్ చివరిదాకా నీళ్లు వెళ్లాల్సి ఉంది నీళ్ల బ్రిడ్జి షట్టర్లు జంగు పట్టిపోయి షట్టర్లు ఓపెన్ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు శివరాయ కట్టువరకు నీరు అందే తట్టు చూడాలని రైతులు అధికారులకు విన్నవిం చుకుంటున్నారు

## ధర్మారంలో నూతనంగా దర్బార్ కేఫ్ సెంటర్

**ధర్మారం ప్రభాతవార్త:**



ధర్మారం మండల ధర్మపురి కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన దర్బార్ కేఫ్ ను శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి
- 25 శాతం రాయితీ పొందాలి
- ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- క్రమబద్ధీకరణకు ఈనెల 31 చివర అవకాశం
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




లేవట్లను క్రమబద్ధీకరించుకొని 25 శాతం రాయితీ పొందాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పైన అవగాహన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, ఎంపీడీవో, ఎంపీఓ, సబ్ రిజిస్టర్ అధికారులు సంబంధిత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయా మండల వారిగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎన్ని దరఖాస్తులు చేస్తారు మండల వారిగా ఆరా తీశారు. కచ్చితంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లబ్ధిదారులు క్రమ బద్దీకరణ పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ..జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లే అవుట్ క్రమబద్ధీకరణ పైన పలు అంశాలపై పై దిశా నిర్దేశం చేశారు.ఎల్ ఆర్ ఎస్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవో ,ఎంపీవోలు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల చేసుకుంటే 25 శాతం తగ్గింపు వర్తిస్తుంది. కావున దీనిని సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అధికారులకు ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ నెల 31 వరకు చివరి రోజు కావున ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల చేపట్టాలని అన్నారు. ఎల్1 ఎల్ 2 ఎల్ 3 రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లే అవుట్ క్రమబద్ధీకరణ అనేది ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారం తగ్గించాలని అనే ఉద్దేశంతో ఎల్ ఆర్ ఎస్ రాయితీ ఇచ్చింది అన్నారు.మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం అని ఏమైనా సలవాలు ఇబ్బందులు ఉన్నా కాల్ సెంటర్లోని సంప్రదించాలని ప్రవేట్ బిల్డర్స్ తెలిపారు.ఈ సమావేశంలో , అదనపు కలెక్టర్ బి.ఎస్ లత డిపిఓ మధన్ మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పక్కా కార్యాచరణ అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పక్కా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ చైర్మన్ గా 16 మంది సభ్యులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయి స్కిల్ కమిటీ పని చేస్తుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20 శాతం జనాభా తయారీ, సర్వీస్ సెక్టార్ లో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమల స్థాపన, స్టార్ట్ అప్ కల్చర్, స్టాండప్ ఇండియా స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటి పై అవగాహన కల్పన కార్యక్రమాలను జిల్లాస్థాయి స్కిల్ కమిటీ ద్వారా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి అవకాశాలు సృష్టించేలా యువతను తయారు చేయాలని అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, కేంద్ర ప్రభుత్వ రంగం, ఆర్మీ, బ్యాంకు రిక్రూట్మెంట్ సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు యువతకు తెలియజేస్తూ వారు ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన శిక్షణ అందించేందుకు కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, మున్సిపల్ భవనంలో ఆర్మీ నేవీ సంబంధించి ఉద్యోగాల భర్తీ వివరాలు నోటీసు బోర్డు లలో ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎలక్ట్రీషియన్ కొరత కూడా ఉందని, ఈ రంగంలో కూడా శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భవన నిర్మాణ పనులకు సంబంధించి న్యాక్ ద్వారా శిక్షణ అందించాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ ద్వారా గార్డెనింగ్, హార్టికల్చర్ లో శిక్షణ అందించాలని అన్నారు. దేశంలోనే పెద్ద కంపెనీల యొక్క ప్రస్తుత డిమాండ్ ప్రకారం మన యువతకు నైపుణ్యత ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. టీ వర్క్స్ తో సమన్వయం చేసుకుంటూ యువతుకు అవసరమైన అవకాశాలు అందులో చూడాలని కలెక్టర్ తెలిపారు. టాటా వంటి సంస్థలతో



సమన్వయం చేసుకుంటూ వర్క్ షాప్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రధానమంత్రి సూర్య రష్మీ యోజన పథకం స్వశక్తి మహిళా సంఘాలు, మెప్మా సంఘాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, వీరికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానల్స్ తయారి డిజైన్ వంటి వివిధ రకాల అవకాశాలను యువతకు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాది కల్పనాధికారి రాఘవేందర్, డి.ఆర్. డి.ఓ. శేషాద్రి, జీ.ఎం. డి.ఐ.సి. హన్మంతు, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, ఎల్.డి.ఎం మల్లికార్జున్ , ఎస్టి , బి.సి సంక్షేమ అధికారులు, జనార్దన్, రాజమనోహర్, లేబర్ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సఖీ కేంద్రం భవనం త్వరలో ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన సఖీ కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన సఖీ కేంద్రం భవనాన్ని, సమీపంలో ఉన్న బాలుర అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను, బండారికుంటలోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని, జూనియర్ కళాశాల లోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో సఖీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు, పరీక్ష హాల్ లోకి విద్యార్థులను అనుమతించే ముందు ప్రాపర్ గా చెక్ చేస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చివేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత ఆసుపత్రిలోని రోగులను నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రులకు పేషెంట్లను తరలించడం జరిగిందని,పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.రవీందర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫలితాలపై ప్రభావం

# చూపని ప్రలోభాలు..

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రలోభాల పర్వం సాగిందా..?దొరికిందే అవకాశం అని దండుకున్న నాయకులు ఎవరు..? చర్చించుకుంటున్న మండల ఎమ్మెల్సీ ఓటర్లు.

ప్రభాతవార్త బీర్పూర్:

కరీంనగర్, నిజామాబాద్ మెదక్ అదిలాబాద్, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసాయి ఫలితాలు కూడా వచ్చాయి అయినా బీర్పూర్ మండలంలో ఎన్నికల వేడి ఇంకా తగ్గట్లేదు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రలోబాల పర్వం సాగిందా..? ఓటర్లలో జరుగుతున్న చర్చల్లో నిజమెంత..? ఆ పార్టీ ఈ పార్టీ అని కాదు అన్ని పార్టీలలో నాయకులు దొరికిందే అవకాశం అని అదును చూసి అందిన కాడికి దండుకున్నారని ఏది ఏమైనా పోటీలో ఉన్న అభ్యర్థులు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న ఓటర్లను ఆకట్టుకోవాలని వరాలజల్లును కురిపిస్తే వరాలు ఓటు హక్కు ఉన్న వారి వరకు చేరకుండ బాధ్యతలు అప్పగించిన వ్యక్తులు నాయకులు ఇదే అవకాశం గా వాడుకున్నారని చర్చించుకుంటున్నారు. జరుగుతున్న చర్చలు నిజమేనా.? నిజా నిజాలు ఏంటి ఎవరికీ అంతుపట్టకుండా ఉందని ఎవరి తోచిన విధంగా వారు చర్చించుకుంటున్నారు.మండలంలో కొందరు నాయకులైతే ఓటర్ల లిస్టు చూసి ఎవరు మనవాళ్లు ఎవరు మనవారు కాదు అని నిర్ణయించేసారట. తమ వారు అనుకునే వారికి వరాల జల్లులు కురిపించిన ఎన్నికల ఫలితాల తర్వాత ఆశించిన ఫలితాలు రాక ఆశ నిరాశ అయిందని ఎక్కడ తము చేసిన తప్పు బయటపడుతది అని నాయకులు మదన పడుతున్నట్టు చర్చించుకుంటున్నారు. అసలు ఎవరైనా మొహం చూసి ఎవరికి ఓటు వేస్తారు ఏ నాయకుడైనా ఎలా నిర్ణయిస్తారని ఇది వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనం అని ఓటర్లు గుసగుసలాడుకున్నారు.నమ్మినవారు నమ్ముకున్న వారు రాజకీయాలలో ఎవరు ఉండరని ఎవరి అవకాశం వాళ్ళే చూసుకుంటారని గెలిస్తే అందరూ తమ విజయం గా చెప్పుకుంటారని అన్ని పార్టీల వారు ప్రలోభాలకు, ఆశలకు గురిచేసి వరాలు కురిపించిన ఎమ్మెల్సీ ఓటర్లు ఎవరికి ఓటు వేశారు అనేది మండలంలో నాయకులకు అంతుపట్టకుండా ఉందనీ మొహాలు చూసి తమ వారు ఎవరు బయట వారు ఎవరు ఎవరికి ఓటు వేశారు అని చెప్పలేని పరిస్థితి ఉందని ఇది ఒక గుణపాఠంగా భవిష్యత్తులో రాబోయే ఎన్నికలలో జాగ్రత్త పడటానికి ఒక సూచనగా చెప్పుకుంటున్నారు. మండలంలో కొన్ని పార్టీలలో పట్టభద్రుల వ్యవహారాలు చూసే విషయంలో ఇతర ప్రాంతాల వారికి బాధ్యతలు అప్పగించడంతో వారు ఏక్ నిరంజన్ గా వ్యవహరించడంతో ఎవరికి వారే అన్న తీరే అన్నట్టు నాయకులు వ్యవహారం సాగిందని, ఏది ఏమైన అన్ని పార్టీలలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లను ఆకర్షించడంలో పార్టీలలోని అట్టడుగు కిందిస్థాయి కార్యకర్తలు,యువత కీలక పాత్ర పోషించారని ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సొంత కర్చులతో ప్రచారం చేశారని కార్యకర్తల కృషితోనే అభ్యర్థులకు ఓట్లు నమోదయినయని అత్యధిక ఓటు మెజార్టీ సాధించడంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న వారి దగ్గరికి చేరుకోవడంలో యువత , అట్టడుగు స్థాయి కార్యకర్తలే సక్సెస్ అయ్యారని ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అహర్నిశలు కృషిచేసిన వారిలో ముందు ఉండేవారు పార్టీల యువజన నాయకులే పార్టీలలో రాబోయే కాలంలో యువతకు బాధ్యతలు అప్పగిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలను చూసే అవకాశం ఉందని యువకులు చర్చించుకుంటున్నారు. కార్యకర్తలే పార్టీలకు బలమని కార్యకర్తలను నమ్ముకున్న పార్టీలకే భవిష్యత్తు ఉంటుందని కార్యకర్తలే అన్ని పార్టీల బలమని ఎలక్షన్ లో వచ్చిన ఫలితాలను చూస్తే అర్థమవుతుందని మండలంలోని యువత చర్చించుకోవడం గమనర్హం

## రామగుండం నూతన సిపిగా

# అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం నూతన పోలీస్ కమిషనర్‌గా అంబర్ కిశోర్ ఝాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాస్‌ను సిఐడికి బదిలీ చేయగా, ఆయన స్థానంలో వరంగల్ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్న అంబర్ కిషోర్ ఝాను ఇక్కడకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదేవిధంగా పెద్దపల్లి డిసిపిగా పనిచేస్తున్న చేతనను తెలంగాణ ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేయగా, ఆమె స్థానంలో వెయిటింగ్‌లో ఉన్న నాన్ క్యాడర్ ఎస్‌పి పి.కరుణాకర్‌ను బదిలీ చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల ఎంఈఓ కార్యాలయంలో జమ్మికుంట మండలంలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అంతే కాకుండా




మహిళల యొక్క అభ్యున్నతి కోసం పాటుపడేలా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా మహిళలు తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులు, అదే విధంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎంఈఓ హేమలత ను ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించి సన్మానించారు.

# ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం జన్ ఔషధి దివస్ 2025

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

ప్రజల ఆరోగ్యకరమైన భవిష్యత్తు, సరసమైన, నాణ్యమైన మందుల కోసం ప్రతి సంవత్సరం ఈ పథకం గురించి అవగాహన పెంచడానికి జనరిక్ ఔషధాల వాడకాన్ని ప్రోత్సహించడానికి మార్చి 7వ తేదీని జన్ ఔషధి దివస్‌గా జరుపుకుంటారు. మార్చి 1 నుండి 7వ తేదీ వరకు




దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలు అనే ప్రత్యేక అవుట్‌లెట్‌ల ద్వారా ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన మందులను అందించడం ముఖ్య లక్ష్యంగా చేసుకొని చేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది జనరిక్ ఔషధాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు. దీంట్లో భాగంగా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ హిమ బిందు, డాక్టర్ ఫరహానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ విజయ్ కుమార్, మోహన్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్‌వైజర్స్ అరుణ, రత్నకుమారి, సదానందం, దేవేందర్ రెడ్డి, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# జెన్ ఔషధీ దివాస్ 2025

**కమలాపూర్, ప్రభాత వార్త:**

సరసమైన, నాణ్యమైన సాధారణ ఔషధాలను ప్రోత్సహించడానికి జెన్ ఔషధీ దివాస్ మార్చి 7 న జరుపుకుంటారు. ఈ పథకం బ్రాండెడ్ వాటి కంటే 50 - 90 శాతం తక్కువ ధరలకు మందులు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మందులను అందించడానికి భారతదేశం అంతటా 1500 కేంద్రాలకు పైగా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. జనరిక్ ఔషధాల వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ ప్రయోజన (పిఎమ్‌బిజెపి) పథకం గురించి అవగాహన పెంచడానికి జాన ఔషధీ దివాస్‌ను దేశవ్యాప్తంగా మార్చి 7 న జరుపుకుంటారు. బ్రాండెడ్ ఔషధాలు అధిక రేటును కలిగి ఉంటాయి. జెన్ ఔషధీ మందులు తక్కువ ధరలో నాణ్యమైనవి ప్రజలకు అందించే ఉద్దేశంతో 2008లో ప్రధానమంత్రి ప్రారంభించడం జరిగింది. జనరిక్ ఔషధాలు బ్రాండెడ్ ఔషధాల కన్నా తక్కువ ధర ఉంటాయి. జనరిక్ ఔషధాలు బ్రాండెడ్ ఔషధాల కంటే సుమారు 50 నుంచి 90 శాతం తక్కువ ధరలో నాణ్యమైనవి ప్రజలకు అందుబాటులో ఉండాలి అనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా 1500 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. విషయాల పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ వైద్య అధికారి నాగరాజు పేషెంట్లకు అవగాహన కల్పించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవీందర్, పిహెచ్ ఎన్ లీలావతి, హెల్త్ సూపర్ వైజర్ మరియా థామస్, స్టాఫ్ నర్స్ సరిత, టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, బాబు, రాము లు పాల్గొన్నారు.




# గ్రామీణాభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి పైన లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో మండలంలోని ఉప్పల్ గ్రామంలో 30 లక్షలు నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ రహదారులు మొదలుకొని నేషనల్ హైవేల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందని అన్నారు. గ్రామాల్లో సమస్యలురాజ్యమేలుతున్న, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పాలకవర్గాలు లేక గ్రామపంచాయతీలను పట్టించుకునే నాథుడు లేక అనాథగా మారాయన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కానీ పనికి మాలిన వ్యాఖ్యలు, రాజకీయాలు చేయడానికి కాంగ్రెస్ నేతలు, మంత్రులు పనికి వస్తారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అనంతరం కాంగ్రెస్ నేతలు, మంత్రులు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు వ్యాఖ్యానిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్లు, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాతపెట్టిన ఇంకా సిగ్గు రాలేదన్నారు. ప్రజలను ఆరు గ్యారంటీలు, 420 హామీలతో, అబద్దాలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రస్తుతం ప్రజలంతా ఛీకొడుతున్నారన్నారు. కాళేశ్వరం పై విచారణ, ఫోన్ టాపింగ్, విద్యుత్ కుంభకోణం, డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేస్ కేసు విషయాలను అటకెక్కించి బిఆర్ఎస్ తో లోపాయి కారి ఒప్పందాల తో ముందుకు కొనసాగుతుంది ఎవరో ప్రజలందరికీ అర్థమైందన్నారు. ఈ మండల పర్యటనలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కనుకుంట్ల అరవింద్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, శనిగరం గ్రామ మాజీ సర్పంచ్ సతీమణి అంత్యక్రియల్లో పాల్గొని పరామర్శించారు. మండల అద్యక్షులు ర్యాకం శ్రీనివాస్, తుమ్మ శోభన్ బాబు, కట్కూరి అశోక్ రెడ్డి, చెలిక శ్రీనివాస్, చిట్టి సుందరయ్య, మేడిపల్లి రాజు, పిట్టల సతీష్, దండవేని శ్రీనివాస్, భోగి భిక్షపతి, బండి కోటేశ్వర రాజ్, మహమ్మద్, బుర కుమార్, రావుల ఆకాష్, కడారి గణేష్, నాసని రాజు, పుష్కురి రాంబాబు, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

## -- సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉండి పని చేస్తున్నామని వరంగల్ సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. శుక్రవారం కమలాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో కమలాపూర్, ఉప్పల్, ఎల్కతుర్తి మూడు సెక్షన్ లలో ఉన్న గ్రామాల విద్యుత్ వినియోగదారుల సమస్యల కోసం లోకల్ కోర్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులకు ఉన్న సమస్యలను వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ.... వినియోగదారులు ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు మార్చడం, ఓల్టేజ్ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలున్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకాని కన్నా మొత్తంలో గల బిల్లులు కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే, మార్చడంలో కానీ నెట్ వర్క్ లో ఏమైనా లోపాలు ఉంటే సరిచేయడంలో కానీ కరెంటు బిల్ లు ఎక్కువ, తక్కువ లు వచ్చిన సమయంలో మండల విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే సిజిఆర్ఎఫ్ కి పోస్ట్ కార్డు ద్వారా కానీ మెయిల్ ద్వారా కానీ నేరుగా హన్మకొండ జిల్లా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేస్తే వెంటనే మండల ఏఈ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణి ని సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టీజీఎన్పిడిసిఎల్ చైర్ పర్సన్ ఎన్ వి. వేణుగోపాల చారి, కె. రమేష్ (మెంబర్ టెక్నికల్) ఆర్. చరణ్ దాస్(మెంబర్ ఫైనాన్స్) ఎం. రామారావు (ఇండిపెండెంట్ మెంబర్), డిఈ సామ్య నాయక్, ఏడిఈ వంశీ, ఏఈ రాములు, ఉప్పల్ ఏఈ సంపత్ రెడ్డి, ఎల్కతుర్తి ఏఈ సుధాకర్, ఆయా మండలాల లైన్ మెన్ లు, స్టాఫ్ టీజీఎన్పిడిసిఎల్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ స్త్రీశక్తి స్వరూపిణీ ..

-తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మహిళ స్త్రీశక్తి స్వరూపిణీ అని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్స్ లో శుక్రవారం రాత్రి మహిళా శక్తి మాన్ పురస్కార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు.ప్రతీ మహిళ విజయం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి శాయశక్తుల కృషి చేయాలన్నారు. ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉన్నారని, ఎన్నోరంగాల్లో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు గతేడాది సాధించిన విజయాలు, మునుముందు నిర్వహించే కార్యక్రమాలపై చర్చించేందుకు మహిళా దినోత్సవం వేదిక లాంటిదన్నారు. ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పలువురికి మహిళా శక్తి మాన్ పురస్కారం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ సూర్యం,గుండేటి రాజు, సందీప్ రావు,శృతి ,ఉష,సునీత, కళాకారులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## బాలుని పై వీధి కుక్క దాడి

తంగళ్ళపల్లి మార్చి 7 ప్రభాత వార్త:





తంగళ్ళపల్లి మండలం బద్దనపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం సమయంలో ఇంటి ముందు ఆడుకుంటున్న జీవన్ 9 సంవత్సరాల వయసున్న బాలుని పై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.దాడిలో బాలుని తలభాగం చెవులు శరీరంలో చాలా చోట్ల దాడి చేశాయి.చుట్టుపక్కల వారు గమనించి కుక్కల దాడి నుండి బాలుని రక్షించి వెంటనే సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.తల్లిదండ్రులు కాలనీవాసులు మాట్లాడుతూ కుక్కలు రోడ్లపై గల్లీలలో గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్నారులు పెద్దలపై దాడి చేస్తున్నాయని వాటి వల్ల ఇంట్లో నుండి బయటకు రావడానికి ప్రజలు భయాందోళన గురవుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించి రక్షణ కల్పించాలని కోరారు.రాత్రివేళలో బయటకు రావాలంటే భయాందోళానికి గురవుతున్నామని వారు తెలిపారు.

## అక్కా చెల్లెల్లు మట్టిలో మాణిక్యాలు

**పేదరికం చదువుకు అడ్డుకాదని నిరూపణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మహిళలు సమాజములో పురుషులను ఏ మాత్రం తీసి పోరు అనడానికి అనేక నిదర్శనలు ఉన్నాయి . ఒకప్పుడు పట్టణ ప్రాంతానికే పరిమితమైన మహిళ ల చైతన్యం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కోకొల్లలు అని చెప్పవచ్చు. మహిళలు అన్నిట్లో సగ భాగం అన్నట్లు ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో వారి సేవలు చెప్పనలవి కాదు .మహిళలు కుటుంబానికే పరిమితం అన్న ఒకప్పటి నానుడి ఇప్పుడు ఆ పరిస్థితికి పూర్తి విరుద్ధం. ఉద్యోగాల్లో ,ప్రజా సేవలో ఏ మాత్రం మగ వారిని తీసి పోరు అనడానికి మహిళలు చేస్తున్న కృషి అంతా ఇంతా కాదు. రోజు రోజుకు సమాజములో వస్తున్న మార్పులకు అనుగుణంగా మగ వాళ్ళతో పాటు ఆడవాళ్లను కూడా ఉన్నత విద్య కోసం గ్రామీణ ప్రాంతాల్లో లక్షలు ఖర్చు చేసి తల్లిదండ్రులు ఉన్నత విద్యానభ్యసించేలా చేస్తూ ,ఉన్నత శిఖరాలను వెళ్లేలా చేస్తున్న కృషి అమోఘం. ఆ కోవలోనే మచ్చుకు ఒక ఉదాహరణ మండలములో చోటు చేసుకుంది. ఇల్లంతకుంట మండలములోని వల్లంపట్ల గ్రామ గౌడ కులానికి చెందిన దొడ్ల రేఖ దేవేందర్ లు ఒక సాధారణ కుటుంబానికి చెందిన వారు .ఉన్న కొద్ది పాటి భూమిలో దేవేందర్ వ్యవసాయం చేస్తూ ,రేఖ గ్రామములో అంగన్ వాడి కార్య కర్తగా చిన్న పిల్లలకు సేవలు అందిస్తుంది . వీరికి ముగ్గురు ఆడ పిల్లలు సంతానం. కుమారులు లేరని ఏ మాత్రం నిరాశ పడకుండా కూతుళ్ళనే కొడుకులుగా భావించి వారికి ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే ఉన్నత విద్య నభ్యసించేలా తల్లిదండ్రులు కృషి చేశారు .తల్లిదండ్రులు కష్టం ,ప్రోత్సాహంతో ముగ్గురు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు .తల్లిదండ్రుల ఒత్తిడి లేకుండా వారికి ఇష్టమైన కోర్సుల్లో చేరి విద్యాభ్యాసం పూర్తి చేశారు .ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ పోటీ పరీక్షలో ముగ్గురు పాల్గొని పెద్ద కూతురు దొడ్ల లహరి ప్రియ పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్ గా వేములవాడలో ,రెండవ కూతురు లతశ్రీ వ్యవసాయ శాఖ సిరిసిల్లలో వ్యవసాయ విస్తరణ అధికారిగా ,మూడవ కూతురు లిఖిత కేంద్ర ప్రభుత్వ డిఆర్డీవో సంస్థలో టెక్నికల్ అసిస్టెంట్ గా ఢిల్లీలో విధులను నిర్వహిస్తున్నారు. ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులను, గ్రామస్తులను ఔరా అనిపించారు. చిన్న వయసులోనే తల్లిదండ్రుల కలలను నెరవేర్చిన ముగ్గురు అక్క చెల్లెల్లు కృషి సమాజానికి ఆదర్శం . మారుమూల గ్రామములో జన్మించి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ముగ్గురిని ఆదర్శంగా తీసుకోవాలని శ్రేయోభిలాషులు పేర్కొంటున్నారు. నేడు మార్చి 8 అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా వారికి ఆశీస్సులు అందజేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు .

## సింగరేణి యాజమాన్యం క్రచ్ ఏర్పాటు చేసి మహిళల ఉద్యోగస్తులకు కానుక ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.





సింగరేణిలో వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న మహిళల ఉద్యోగస్తుల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రచ్ ఏర్పాటుపై సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ చేసి బహుమతిగా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ 1 బ్రాంచ్అధ్యక్షులు ఆరేపల్లి రాజమోళి, కార్యదర్శి మెండె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భూపాలపల్లిలో మొదలుపెట్టి అన్ని ఏరియాలలో మహిళా ఉద్యోగుల సమస్యలపై క్రచ్ ఏర్పాటు కోసం జియంలకు వినతి పత్రాలు, 2డెరెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు ఎక్కడ ఆచరణలోకి తీసుకు రాలేదని, మరోవైపు గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడమని దాటవేస్తున్నారే తప్ప ఆచరణలోకి తీసుకురావడం లేదని, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి క్రచ్ ఏర్పాటుపై సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని గుర్తింపు సంఘాన్ని కోరారు.

## సస్పెండ్ ఎత్తివేసి యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



అకారణంగా సస్పెండ్ గురి అయిన పెద్దపల్లి జిల్లా నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న లింగంపల్లి శంకర్పై సస్పెండ్ ఎత్తివేసి యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లా కలెక్టర్కు, జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జిల్లా కన్వీనర్ లంక సదయ్యలు మాట్లాడారు ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, మంతెన లింగయ్యపా ల రాజేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇగురాల కృష్ణయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, జిల్లా కో కన్వీనర్లు దుబాసి బొందయ్య, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, పోగుల రంగయ్య, ఇండి బిల్లి రవీంద్ర కుమార్, పెగలపల్లి నారాయణ, కలవల రాజేశం, ఎండి.నవాబ్, మేకల సురేష్, బూడిద సంపత్, దొమ్మటి శేఖర్, పుల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేసిన వ్యక్తి లింగారెడ్డి

తంగళ్ళపల్లి,మార్చి 7,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిరిపాక ప్రణయ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో, రాజకీయ పార్టీల సమావేశాల్లో కొంతమంది వ్యక్తులు ఎస్,ఎస్,కేబుల్ యజమాన్యంలో భాగస్వాములైన పుర్మాని రామ్ లింగారెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు, ఏకవచనంతో సంభోదించడం చేస్తూ ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారు.గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జర్నలిస్టుల యూనియన్ లో కీలకంగా వ్యవహరించి సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొనసాగి,జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడిన చరిత్ర ఆయనకు ఉంది అని అన్నారు.వ్యక్తిగతంగా వివిధ రాజకీయ పార్టీలలో కొనసాగి ప్రజలచే ఎన్నుకోబడి పదవులను నిర్వహించిన చరిత్ర వారి కుటుంబానికి ఉంది అని తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమానికి ఆయన వ్యక్తిగతంగా,అలాగే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించడంలో ప్రత్యేకంగా పనిచేశారు అని అన్నారు.జర్నలిస్టులకు ఏ ఆపద, సమస్య వచ్చినా మొదటగా స్పందించి అండగా నిలిచిన ఏకైక వ్యక్తి అని అన్నారు.ఆయన ద్వారా కొంతమంది జర్నలిస్టులు వ్యక్తిగతంగా ఎంతో లబ్ధి పొంది నేడు ఆయన పై మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.నిన్న,మొన్నటి వరకు ఆయన వెంటే ఉన్న కొంతమంది విలేకరులు నేడు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాలలో,వార్తా ప్రసారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు.కరోనా సమయంలో ప్రతి జర్నలిస్టు కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిరిపాక ప్రణయ్,ఉపాధ్యక్షుడు కంకణాల రాజేష్,ప్రధాన కార్యదర్శి బర్ల బాలు,ఐజేయు మండల అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రంగు శ్యామ్,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర సహాయ మంత్రిని కలిసిన గ్రామాల ప్రజలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని వల్లంపట్ల, వంతడుపుల ,గాలి పెల్లి గ్రామాల ప్రజలు శుక్రవారం కలిసారు.ముందుగా కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి సత్కరించారు. గాలిపెల్లి నుండి వయా వంతడుపుల మీదుగా వల్లంపట్ల వరకు దాదాపు 10 కిలో మీటర్ల దూరం ఉన్న మట్టి రోడ్డును బిటి రోడ్డుగా నిర్మించడానికి త్వరలో మంజూరికి కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు.వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు గ్రామస్తులు తెలిపారు . కట్ట నర్సింహారెడ్డి,కర్ల లక్ష్మణ్,జనగామ రాజు,మందాల నరేందర్, సామ బాల్ రెడ్డి, కాట్నపల్లి రవీందర్ రెడ్డి,చిమ్మనగొట్టు శ్రీనివాస్, సామ సంతోష్ కుమార్ రెడ్డి ,మిట్టపల్లి మధు రెడ్డి ,దుర్మట్ల కనకయ్య, గొడుగు తిరుపతి ఉన్నారు.